


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 365, పేజీలు - 08
బుధవారం, జూన్ 24, 2026 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




# రేవంత్ ప్రతిపాదనకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**- హైదరాబాద్ కు భారీ వరం**
**- ఫేజ్-2 విస్తరణపై కేంద్రంతో చర్చలు సఫలం**
**- కన్సల్టెంట్ నియామం.. విస్తరణ దిశగా కసరత్తు**

**న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ మెట్రో రైలు స్వాధీనం, ఫేజ్-2 విస్తరణపై కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 స్వాధీనం, ఫేజ్-2 విస్తరణకు ఉన్న ఆటంకాలను తొలగించేందుకు రెండు రోజులపాటు కేంద్ర మంత్రులతో రేవంత్ జరిపిన చర్చలు సక్సెస్ అయ్యాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా గడుపుతున్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులతో పాటు పలు ప్రాజెక్టులకు అనుమతుల కోసం వరుసగా కేంద్ర మంత్రులతో రేవంత్ రెడ్డి భేటీ అవుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం ఉదయం కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో కీలకంగా సమావేశం అయ్యారు.



### కన్సల్టెంట్‌ను నియమించాలని సీఎం, కేంద్ర మంత్రులు నిర్ణయం

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి.. కేంద్ర మంత్రి ఖట్టర్ నివాసానికి వెళ్లి దాదాపు 45 నిమిషాల పాటు చర్చలు జరిపారు. ఈ సమావేశంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో ఫేజ్- 1 వాల్యుయేషన్, స్వాధీనానికి అవసరమైన లోన్ సేకరణ, రుణ సంస్థ ఎంపిక, మెట్రో ఫేజ్-2 విస్తరణ, నిర్మాణ వ్యయం, అందుకు అవసరమైన రుణాల సేకరణ తదితర అంశాలను అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్‌ను నియమించాలని కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్ సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 వాల్యుయేషన్, స్వాధీనానికి అవసరమైన లోన్ సేకరణ, రుణ సంస్థ ఎంపిక, మెట్రో ఫేజ్-2 విస్తరణ, నిర్మాణ వ్యయం, అందుకు అవసరమైన రుణాల సేకరణ తదితర అంశాలను అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్‌ను నియమించాలని కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్ సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చారు. కన్సల్టెంట్‌గా ఎస్బీఐకాప్స్ ని ఎంపిక చేశారు. మెట్రో ఫేజ్- 1 వాల్యుయేషన్, ఫేజ్-2 విస్తరణతో పాటు ఇతర అంశాలపై ఎస్బీఐకాప్స్ సమగ్రంగా అధ్యయనం చేయనుంది. ఆ సంస్థ ఇచ్చే నివేదిక ఆధారంగా చర్యలు చేపట్టనున్నారు. కన్సల్టెంట్ అధ్యయనం సమయంలో సమన్వయానికి ప్రతినిధులుగా కేంద్ర నుంచి ఒక అధికారి, రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి ఉండాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ అధికారులు ఇద్దరు సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియ ముందుకు సాగేందుకు కృషి చేస్తారు.

2లో..

## పుట్టిన ప్రతి బిడ్డకు గోల్డ్ రింగ్

**- సీఎం విజయ్ సంచలన నిర్ణయం**




**చెన్నై (ప్రశ్న న్యూస్)** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తాయిమామన్ గోల్డ్ రింగ్ పథకాన్ని త్వరలోనే ప్రారంభించనున్నారు. ఈ పథకం కోసం బడ్జెట్ లో రూ. 755.83 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. జూన్ 22,2026 నుంచి ప్రభుత్వ ఆస్పత్రిలో పుట్టిన బిడ్డలకు ఈ పథకం వర్తిస్తుందని స్పష్టం చేశారు. తాయిమామన్ గోల్డ్ రింగ్ స్కీమ్ ను సెప్టెంబర్ 15 న పెరియార్ అన్నా జన్మదినం సందర్భంగా ప్రారంభిస్తామని సీఎం విజయ్ పేర్కొన్నారు. ఇదే విషయంపై రాష్ట్ర ఆరోగ్య, హ్యూమన్ సర్వీసెస్ శాఖ కీలక ప్రకటన చేసింది. తమిళనాడులో శాశ్వత నివాసం ఉన్న కుటుంబాలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని తెలిపింది. ఈ మేరకు విడుదల చేసిన ప్రెస్ రిలీజ్ లో తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలో పలు కీలక ప్రాజెక్టులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

2లో..

## రేవంత్ ఏ స్కీమ్ తెచ్చినా..
# దాని వెనుక స్కాం ఉంటది

**- రేవంత్ కన్ను మెట్రో భూములపై పడిందన్న కేటీఆర్**
**- సొంత మనుషులకు భూములు కట్టబెట్టేందుకే మెట్రోను స్వాధీనం చేసుకున్నారని ఆరోపణ**
**- రేవంత్, కిషన్ రెడ్డి ఢిల్లీలో కొత్త డ్రామా మొదలుపెట్టారని ఆరోపణ**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డికి ఒక్కటే ఎజెండా ఉందని, అది మెట్రో భూముల స్కామ్ అని మండిపడ్డారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన కేటీఆర్, "రేవంత్ రెడ్డి కన్నంతా మెట్రో భూముల మీదే పడింది. ఏ స్కీమ్ తెచ్చినా దాని వెనుక ఒక స్కామ్ పక్కా ఉంటుంది" అని ఆరోపించారు. మెట్రో సమీపంలో 280 ఎకరాల విలువైన భూములు ఉన్నాయని, వీటి విలువ సుమారు రూ.30 వేల కోట్లు అని తెలిపారు. రేవంత్ రెడ్డి ఈ భూములను తన అన్నదమ్ములు, బావమరుదులు, అల్లుళ్లకు కట్టబెట్టడానికే మెట్రోను స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. దీని కోసం ప్రజలపై రూ.14 వేల కోట్ల భారం మోపారని విమర్శించారు."కేసీఆర్

2లో..

## ఘనంగా పద్మ అవార్డుల ప్రదానోత్సవం

**- 65 మంది ప్రముఖులకు పద్మ అవార్డులు**
**- కార్యక్రమానికి హాజరైన మోదీ, అమిత్ షా**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రపతి భవన్‌లో రెండో విడత పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 65 మంది ప్రముఖులకు పద్మ అవార్డులు అందజేశారు. ఈ విడతలో మొత్తం 2 పద్మ విభూషణ్, 7 పద్మభూషణ్, 56 పద్మశ్రీ పురస్కారాలు

2లో..

# ఉద్యోగులపై వరాల జల్లు..
## భారీ పెట్టుబడులకు ఆమోదం

### - ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు

**- రూ.39,355 కోట్ల పెట్టుబడులకు ఆమోదం**
**- రాష్ట్రంలో 34,610 మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలకు గ్రీన్ సిగ్నల్**
**- మౌలిక వసతులకు టెండర్లకు ఆమోదం - కొందరు ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం**
**- పీఎస్‌యూల్లో రిటైర్మెంట్ వయసు 62కి పెంపు - పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు**






అమరావతి (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం, రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం, రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయడం, ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం, పర్యాటక రంగం అభివృద్ధి వంటి అంశాలపై క్యాబినెట్ ప్రధానంగా దృష్టి సారించింది. సమావేశానంతరం తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు.

**భారీగా పారిశ్రామిక పెట్టుబడులు**

రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే లక్ష్యంతో స్టేట్

2లో..

## వడ్డెరలకు ఇచ్చిన హామీని నెరవేర్చాం

**- 33 శాతం కేటాయిస్తూ జీవో జారీ చేసిన ప్రభుత్వం**



అమరావతి (ప్రశ్న న్యూస్) వడ్డెర సామాజికవర్గానికి క్వారీల్లో 33 శాతం వాటా కేటాయించాలని యువగళం పాదయాత్ర సమయంలో నారా లోకేశ్ ఇచ్చిన హామీని నెరవేర్చుతూ కూటమి

2లో..

## పులివెందులలో వైఎస్ జగన్ పర్యటన

**- ప్రజాదర్బార్‌తో ప్రజలతో మమేకమైన వైసీపీ అధినేత**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మంగళవారం పులివెందులలో ప్రజలతో మమేకమయ్యారు. సాయంత్రం పులివెందులకు చేరుకున్న ఆయన భాకరాపురంలోని క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి అభిమానులు, పార్టీ శ్రేణులు, వివిధ వర్గాల ప్రజలు, బాధితులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. క్యాంపు కార్యాలయానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు,

2లో..

## తెలంగాణ హౌసింగ్ బోర్డ్ బంపర్ ఆఫర్

**- పేరు సూచిస్తే లక్ష రివార్డ్**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఒకప్పుడు సినిమా టైటిల్ చెప్తే గిఫ్ట్ ఇచ్చేవారు. అలాగే సీరియల్ టైటిల్ సూచించినా కూడా నగదు బహుమతి ఇచ్చేవారు. అలాగే పలు రాష్ట్రప్రభుత్వాలు కీలకమైన పథకాలకు పేర్లు సూచించాలని, యాప్ట్ అయిన పేరు పెట్టిన వారికి భారీగా నగదు బహుమతి అందజేసేవారన్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా తెలంగాణ ప్రభుత్వం కూడా ఇదే ఆఫర్ ప్రకటించింది. హైదరాబాద్ మహానగరంలో ప్రతిపాదిత భారీ గృహ నిర్మాణ పథకానికి ఆకర్షణీయమైన పేరును సూచించాలని ప్రభుత్వం కోరింది. ఈ పథకానికి అత్యుత్తమ పేరును సూచించిన విజేతకు తెలంగాణ గృహనిర్మాణ సంస్థ (టీజీహెచ్‌బీ) రూ. లక్ష నగదు బహుమతిని ఇస్తామని ప్రకటించింది.

**క్యూర్ పరిధిలో లక్ష గృహ నిర్మాణాలు**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హైదరాబాద్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన సంగతి తెలిసిందే. పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీకి అనుగుణంగా హైదరాబాద్ నగరాన్ని మూడు ప్రత్యేక జోన్లుగా విభజించిన సంగతి తెలిసిందే. క్యూర్,

2లో..

## దేశంలో 109 కోట్లు దాటిన ఇంటర్నెట్ యూజర్లు

**- టెలికాం రంగంపై కీలక నివేదిక విడుదల చేసిన ట్రాయ్**
**- గణనీయంగా పెరిగిన బ్రాడ్‌బ్యాండ్, వైర్‌లెస్ వినియోగదారులు**
**- లైసెన్స్ ఫీజు రూపంలో వేల కోట్ల ఆదాయం**




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత టెలికాం రంగం అప్రతిహత వృద్ధిని కొనసాగిస్తోంది. దేశంలో ఇంటర్నెట్, టెలిఫోన్ వినియోగదారుల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) తన తాజా నివేదికలో వెల్లడించింది. 2026 మార్చి నాటికి దేశంలో

2లో..

## మరో తిమింగలంపై ఏసీబీ వల

**- అదుపులోకి ఆబ్కారీ సూపరింటెండెంట్ మల్లారెడ్డి**
**- 8 ప్లాట్లు, 10 ఎకరాల భూమి**
**- 4 ఇళ్లు, రూ.50 లక్షల బ్యాంక్ బ్యాలెన్స్**
**- ఎక్సైజ్ సూపరింటెండెంట్ అవినీతి ఆస్తులు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గత కొన్ని రోజులుగా తెలంగాణలో ఏసీబీ దాడులు అవినీతి అధికారుల గుండెల్లో దడ పుట్టిస్తున్నాయి. భారీగా లంచాలు తీసుకుని అవినీతి, అక్రమాస్తులు పెంచుకున్న అధికారులపై వస్తున్న ఫిర్యాదులపై ఫోకస్ పెట్టిన ఏసీబీ అధికారులు వారి అవినీతి చిట్టాలను బయటికి తీస్తున్నాయి. పక్కా ఆధారాలతో రంగంలో దిగి కీలక పత్రాలు, భారీగా అవినీతి సొమ్ము, ఆభరణాలను స్వాధీనం చేసుకుంటున్నాయి. కొన్ని

2లో..

## దేశ రాజధాని ఢిల్లీని ముంచెత్తిన దుమ్ము తుపాను

**- గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు**
**- పలు ప్రాంతాలకు ఐఎండీ ఆరెంజ్, రెడ్ అలర్ట్ జారీ**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశ రాజధాని ఢిల్లీతో పాటు పరిసర ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. మంగళవారం మధ్యాహ్నం గురుగ్రామ్ సహా ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలోని పలు ప్రాంతాలను తీవ్రమైన దుమ్ము తుపాను ముంచెత్తింది. దీని ప్రభావంతో దట్టమైన ధూళి మేఘాలు కమ్ముకోవడమే కాకుండా, బలమైన ఈదురుగాలులు వీచాయి. పలుచోట్ల

2లో..

# రేవంత్ ప్రతిపాదనకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

### హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్ 2పై చర్చలు

ఈ భేటీలో హైదరాబాద్ మెట్రో రైలు రెండో ఫేజ్ పై ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. మెట్రో ప్రాజెక్టుకు సంబంధించిన రుణాలు విడుదల చేయడం, రెండో దశ విస్తరణకు పూర్తి స్థాయిలో అనుమతులు, అవసరమైన నిధులను మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రమంత్రిని కోరారు. ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, మెట్రో రైల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ కూడా పాల్గొన్నారు.

### మొన్న ఘాటు లేఖలు.. నేడు హ్యాపీ మీటింగ్స్


రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బృందంతో పాటు ఢిల్లీలో కేంద్ర మంత్రులతో వరుసగా సమావేశం అవుతున్నారు. మొన్నటివరకూ ఉప్పు నిప్పులా సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు విమర్శలు చేసుకుని, బహిరంగ లేఖలు రాసుకున్నారు. అయితే రాష్ట్ర ప్రయోజనాల కోసం వీరిద్దరూ కలిసి ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో నిన్నటి నుంచి సమావేశం అవుతున్నారు. సోమవారం నాడు సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అశ్విని వైష్ణవ్‌లను కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. బాపూఘాట్ వద్ద ప్రాజెక్టుకు రక్షణ భూములు కేటాయిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆదిలాబాద్ ఎయిర్ ఫోర్స్ ఎయిర్ పోర్టుకు సంబంధించి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందన్నారు.

# పుట్టిన ప్రతి బిడ్డకు గోల్డ్ రింగ్

అందులో ముఖ్యమైనది తాయిమామన్ గోల్డ్ రింగ్ పథకం.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో జన్మించిన ప్రతి శిశువుకు గౌరవంగా ఒక గ్రామ్ గోల్డ్ రింగ్ ను అందించే ఉద్దేశంతో ఈ పథకం అందుబాటులోకి రానుంది.తల్లీ బిడ్డల ఆరోగ్యం, సంక్షేమానికి తమిళనాడు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఇక ఇతర పథకాలైన.. గర్భిణీలకు ఆర్థిక సాయం, ఫ్రీ డెలివరీ అండ్ అప్పుడే పుట్టిన పిల్లలకు సేవలు, ఎమర్జెన్సీ కేర్, న్యూట్రిషన్ సపోర్ట్, తదితర కార్యక్రమాలను విజయవంతంగా ప్రభుత్వం అమలు చేస్తోంది. తమిళ సంప్రదాయం ప్రకారం.. పుట్టిన బిడ్డలకు మేనమామ తరఫున గోల్డ్ రింగ్ ను అందించడం ఆనవాయితీ. అయితే ఈ సంప్రదాయాన్ని కొనసాగించే విధంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో జన్మించిన శిశువులకు సీఎం విజయ్ స్వయంగా మేనమామగా మారి ఈ పథకాన్ని అందిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. తాయిమామన్ గోల్డ్ రింగ్ పథకం కింద సంవత్సరానికి రూ. 755.83 కోట్లను తమిళనాడు ప్రభుత్వం ఖర్చు చేయనుంది. ఈ మేరకు పథకం అమలుకు తక్షణమే టెండర్లను ఆహ్వానించాలని తమిళనాడు సీఎం విజయ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పథకం జూన్ 22, 2026 నుంచి ప్రభుత్వ ఆస్పత్రుల్లో జన్మించిన ప్రతి బిడ్డకు వర్తించనుంది. పెరియార్ అన్నా జన్మదినం సందర్భంగా ఈ పథకాన్ని సెప్టెంబర్ 15న సీఎం విజయ్ ప్రారంభించనున్నారు.

## ఉద్యోగులపై వరాల జల్లు..

# భారీ పెట్టుబడులకు ఆమోదం




ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ (ఎస్ఐపీబీ) సిఫారసు చేసిన పలు ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. మొత్తం రూ.39,355 కోట్ల పెట్టుబడులతో, 34,610 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పించే పరిశ్రమలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

### ఇందులో భాగంగా ఏర్పాటు చేయనున్న కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులు:

ప్రీమియర్ ఎనర్జీస్ (తిరుపతి): రూ.3,936 కోట్ల పెట్టుబడితో సిలికాన్ వేఫర్, మాడ్యూల్ తయారీ యూనిట్. 540 మందికి ఉపాధి.

కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ (అనకాపల్లి): రూ.2,788 కోట్ల పెట్టుబడితో 1000 మెగావాట్ల డేటా సెంటర్.

ప్రొటేరియల్ ఇండియా (అనకాపల్లి): రూ.2,250 కోట్ల పెట్టుబడితో నియోడిమియం ఐరన్ బోరాన్ మాగ్నెట్ తయారీ పరిశ్రమ. 530 మందికి ఉపాధి.

ఎస్ఎఫ్వీఓఎన్ఈ ఇండియా (కాకినాడ): రూ.1,900 కోట్ల పెట్టుబడితో వాడిన వంట నూనెల నుంచి విమాన ఇంధనం తయారు చేసే యూనిట్. 2,500 మందికి ఉపాధి.

ఎన్ఎస్ మాగ్నటెక్ (తిరుపతి): రూ.1,250 కోట్ల పెట్టుబడితో రేర్ ఎర్త్ పర్మనెంట్ మాగ్నెట్ తయారీ. 400 మందికి ఉపాధి.

ఏపీ జేఎస్‌డబ్ల్యూ స్టీల్ (ప్రకాశం): రూ.1,230 కోట్లతో స్టీల్ బెనిఫికేషన్ ప్లాంట్.

వీటితో పాటు రేర్ ఎర్త్ మెటల్స్ వెలికితీత, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికంగా ఎండ్-టు-ఎండ్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

### అమరావతికి జవసత్వాలు

ఐదేళ్లుగా నిలిచిపోయిన రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు క్యాబినెట్ పలు నిర్ణయాలు తీసుకుంది.అమరావతిలో డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ కోసం గతంలో టాబ్ ట్రీడ్ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని రద్దు చేసి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా 35,000 టన్నుల సామర్థ్యంతో కొత్త వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయం.ల్యాండ్ పూలింగ్ రైతులకు కేటాయించిన ప్లాట్లలో రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల పనులకు సంబంధించిన టెండర్లకు ఆమోదం.రైతుల ప్లాట్ల సరిహద్దుల వివాదాలను పరిష్కరించేందుకు అవసరమైన రెక్టిఫికేషన్ డీడ్‌లపై స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల నుంచి మినహాయింపు.పనుల పర్యవేక్షణ కోసం ఏపీసీఆర్‌డీఏలో 95 తాత్కాలిక పోస్టుల (డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు) మంజూరు.ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ అకాడమీ భవన నిర్మాణానికి రూ.130.38 కోట్లకు టెండర్ ఆమోదం.

### ఉద్యోగులకు శుభవార్త

ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్లపై క్యాబినెట్ సానుకూలంగా స్పందించింది. 2004కు ముందు నోటిఫికేషన్ పొంది, ఆ తర్వాత నియామకం అయిన 2003 డీఎస్సీ టీచర్లు, 10/99 గ్రూప్-1 ఉద్యోగులు సహా మొత్తం 10,715 మంది సీపీఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) వర్తింపజేయాలని నిర్ణయించింది. షెడ్యూల్ 9, 10 పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థల (పీఎస్‌యూ) ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. 62 ఏళ్లు పూర్తికాని రిటైర్డ్ ఉద్యోగులు తిరిగి విధుల్లో చేరేందుకు అవకాశం కల్పించారు.

### పోర్టులు, పర్యాటకం, ఇతర నిర్ణయాలు

పోర్టుల అభివృద్ధి: కేంద్ర ప్రభుత్వ నూతన చట్టాలకు అనుగుణంగా మచిలీపట్నం పోర్టు పరిధిని 64 కి.మీ. నుంచి 15 కి.మీ.కు, రామయ్యపట్నం పోర్టు పరిధిని 51 కి.మీ. నుంచి 15 కి.మీ.కు కుదిస్తూ నోటిఫికేషన్ల జారీకి ఆమోదం. రామయ్యపట్నం పోర్టును డీబీఎఫ్ఓటీ పద్ధతిలో అభివృద్ధి చేసేందుకు ఆపరేటర్ నియామకానికి ఆర్ఎఫ్‌పీ జారీకి అనుమతి.

పర్యాటకం: గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు 'హోమ్ స్టే', 'బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్' ఏర్పాటును సులభతరం చేస్తూ పర్యాటక పాలసీకి సవరణలు. తిరుపతి మినహా రాష్ట్రంలోని ఇతర విమానాశ్రయాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో బార్లు, రిటైల్ మద్యం దుకాణాల ఏర్పాటుకు నూతన విధానానికి ఆమోదం.రవాణా శాఖ: ఇతర రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న టూరిస్ట్ బస్సులను రాష్ట్రంలోకి ఆకర్షించేందుకు, ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్ వాహనాల త్రైమాసిక పన్నును ప్రతి సీటుకు రూ.4,000 నుంచి రూ.2,500కు తగ్గింపు.ఆరోగ్యశ్రీ: నెట్‌వర్క్ ఆసుపత్రులకు బిల్లుల చెల్లింపులో జాప్యాన్ని నివారించేందుకు "బిల్ డిస్కౌంటింగ్ సిస్టమ్"కు ఆమోదం. దీనివల్ల ఆసుపత్రులు ప్రభుత్వ గ్యారెంటీతో బ్యాంకుల నుంచి తక్షణమే నిధులు పొందవచ్చు.పరిపాలన: రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన మార్కాపురం, పోలవరం సహా 28 జిల్లాల కలెక్టరేట్లలో పాలనను బలోపేతం చేసేందుకు అదనపు పోస్టుల క్రమబద్ధీకరణకు ఆమోదం.పునరుత్పాదక ఇంధనం: కడప జిల్లాలో 1000 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ఏపీఎస్పీసీఎల్‌కు భూమి కేటాయింపు. యాగంటి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ సామర్థ్యాన్ని 1000 మెగావాట్ల నుంచి 1500 మెగావాట్లకు పెంచేందుకు ఆమోదం.ఈ మేరకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్న అంశాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వెల్లడించారు. ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# ఘనంగా పద్మ అవార్డుల ప్రదానోత్సవం

ప్రదానం చేశారు. సినీ, సాహిత్య, వైద్య, క్రీడా తదితర రంగాల్లో విశేష కృషి చేసిన పలువురు ప్రముఖులు ఈ గౌరవాలను అందుకున్నారు. మలయాళ సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ నటుడు మమ్ముట్టికి పద్మభూషణ్ పురస్కారం లభించింది. అలాగే ప్రముఖ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడుకు కూడా పద్మభూషణ్ అవార్డు ప్రదానం చేశారు. తెలుగు సినీ రంగానికి చెందిన ప్రముఖ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌తో పాటు నటుడు ఆర్. మాధవన్‌కు పద్మశ్రీ పురస్కారాలు దక్కాయి. క్రికెటర్ రోహిత్ శర్మకు కూడా పద్మశ్రీ అవార్డును రాష్ట్రపతి అందజేశారు. దేశ అభివృద్ధికి, తమ తమ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గౌరవించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది పద్మ పురస్కారాలను ప్రదానం చేస్తోంది.

# రేవంత్ ఏ స్కీమ్ తెచ్చినా.. దాని వెనుక స్కాం ఉంటది

ప్రభుత్వం 72 కిలోమీటర్ల మెట్రోను బ్రహ్మాండంగా నిర్మించింది. ఎయిర్‌పోర్ట్ మెట్రో టెండర్లు కూడా పూర్తి చేసి, 2023 జూన్-జులైలోనే పనులు ప్రారంభించాల్సి ఉండగా, రేవంత్ రెడ్డి వచ్చి ఎయిర్‌పోర్ట్ మెట్రోను రద్దు చేశారు. ఇది తుగ్లక్ నిర్ణయం" అని కేటీఆర్ మండిపడ్డారు. ఎయిర్‌పోర్ట్ మెట్రో కొనసాగి ఉంటే ఈ పాటికి పూర్తి అయి ఉండేదని చెప్పారు. భూసేకరణ సమస్య కూడా లేకుండా, ఔటర్ రింగ్ రోడ్డును అనుసంధానం చేసి ట్రాఫిక్ సమస్యలు తగ్గించాలని ఆలోచన చేశామని కేటీఆర్ గుర్తు చేశారు. ప్రస్తుతం కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఢిల్లీలో కొత్త డ్రామా మొదలుపెట్టారని, మళ్లీ మెట్రో పనులు ప్రారంభించాలంటే 2028లో కేసీఆర్‌ను మళ్లీ సీఎంగా చేయాల్సి ఉంటుందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

వడ్డెరలకు ఇచ్చిన హామీని నెరవేర్చాం

ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వడ్డెరలకు 33 శాతం వాటా కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నం. 126 జారీ చేసింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, "యువగళం పాదయాత్రలో ప్రజలు పడుతున్న కష్టాలను ప్రత్యక్షంగా చూశాను. ఆ సమయంలో వడ్డెర సోదరులు తమ కులవృత్తిని కొనసాగించడానికి క్వారీలు కేటాయించాలని నన్ను కోరారు. ఆనాడు ఇచ్చిన హామీ మేరకు ఈ జీవో జారీ చేశాం" అని తెలిపారు. తమ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని చెప్పారు. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని లోకేశ్ వ్యాఖ్యానించారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నామని అన్నారు. మరోవైపు, కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వడ్డెర సంఘాల నేతలు, కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమ కులవృత్తికి ప్రభుత్వం గుర్తింపు ఇచ్చినందుకు వారు మంత్రి లోకేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# పులివెందులలో వైఎస్ జగన్ పర్యటన

నాయకులు, మహిళలు, యువత, వృద్ధులు, దివ్యాంగులు, అభిమానులను వైయస్ జగన్ ఆప్యాయంగా పలకరించారు. తెలిసిన ప్రతి కార్యకర్తను పేరు పేరునా పలకరిస్తూ వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ నేతల వేధింపులు, ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితుల సమస్యలను విని వారికి ధైర్యం చెప్పారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా పార్టీ అండగా ఉంటుందని, తాను అండగా నిలుస్తానని వైఎస్ జగన్ భరోసా కల్పించారు.

### వైఎస్ జగన్ నినాదాలతో మార్మోగిన క్యాంపు కార్యాలయం

ప్రజాదర్బార్ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అభిమానుల కోరిక మేరకు పలువురితో సెల్ఫీలు దిగుతూ, ఒక్కొక్కరితో విడివిడిగా మాట్లాడారు. వైఎస్ జగన్ పులివెందులకు వస్తున్నారనే సమాచారంతో పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. పార్టీ అభిమానులు, కార్యకర్తలు, యువత, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు భారీగా హాజరయ్యారు. క్యాంపు కార్యాలయ ప్రాంగణమంతా జనంతో కిక్కిరిసిపోయింది. వైఎస్ జగన్‌ను చూడగానే అభిమానులు జై జగన్ నినాదాలతో హోరెత్తించారు. క్యాంపు కార్యాలయం మొత్తం పార్టీ శ్రేణుల సందడితో మార్మోగింది.

### ఆయేషాను పరామర్శించిన వైఎస్ జగన్

పులివెందుల హెలీప్యాడ్ నుంచి భాకరాపురంలోని క్యాంపు కార్యాలయానికి వెళ్తున్న సమయంలో భాకరాపురానికి చెందిన ఆయేషాను వైసీపీ అధినేత వైఎస్ జగన్ పరామర్శించారు. బ్రెయిన్ టీబీతో బాధపడుతున్న ఆయేషాకు మూడేళ్ల క్రితం వైద్య సహాయం అందించిన వైఎస్ జగన్ ప్రస్తుతం ఆమె ఆరోగ్యం మళ్లీ క్షీణించిందని తెలుసుకుని కాన్వాయ్‌ను ఆపి స్వయంగా దిగివచ్చి ఆమెను పరామర్శించారు. ఆయేషా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న వైఎస్ జగన్ అవసరమైన వైద్య సహాయాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయేషా భర్త బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ.. వైఎస్ జగన్ దయ వల్లే గతంలో మెరుగైన వైద్యం అందింది. ఆయన చేసిన మేలు ఎప్పటికీ మర్చిపోలేం అని కృతజ్ఞతలు తెలిపారు. పులివెందుల పర్యటన సందర్భంగా వైఎస్ జగన్‌ను ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి పార్టీ కార్యక్రమాలు, స్థానిక పరిస్థితులపై చర్చించారు. ప్రజల మధ్యకు వచ్చి వారి సమస్యలు తెలుసుకుంటున్న జననేతకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి.

# తెలంగాణ హౌసింగ్ బోర్డ్ బంపర్ ఆఫర్

ప్యూర్, రేర్ విభాగాలుగా విభజించింది. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) ప్రాంతంలో అల్పాదాయ వర్గాలకు లక్ష ఇళ్లను నిర్మించాలన్నది ఈ పథకం ప్రధాన లక్ష్యం.ఈ లక్ష ప్లాట్ల నిర్మాణ పథకానికి పేరు ఖరారునకు హౌసింగ్ బోర్డు వినూత్న ప్రయత్నం చేపట్టింది. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకానికి మంచి పేరును నేరుగా ప్రజల నుంచే స్వీకరించాలని హౌసింగ్ బోర్డు నిర్ణయించింది. మంచి పేరును సూచించిన వారికి లక్ష రూపాయల బహుమతిని అందచేస్తామని ప్రకటించింది. సోషల్ మీడియా వేదికగా ఈ అంశంలో బహిరంగ పోటీని నిర్వహిస్తున్నట్లు హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ వీపీ గౌతం ఒక ప్రకటనలో తెలిపారు.

### క్యూర్ పరిధిలో హౌసింగ్ బోర్డు తొలి ప్రాజెక్టు

మధ్య తరగతి, ఎగువ మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి వారికి కూడా అందుబాటులో ఉండేలా తెలంగాణ హౌసింగ్ బోర్డు ఇళ్లు నిర్మించి ప్రజలకు అందజేస్తున్న సంగతి తెలిసిందే. ఎటువంటి వివాదాలు లేకుండా, అందుబాటులోని ఉన్న ధరలకే అల్పాదాయ వర్గాల ప్రజలకు సొంత ఇంటి కలలను నెరవేర్చడంలో హౌసింగ్ బోర్డుకు ప్రత్యేక గుర్తింపు ఉంది.

అంతేకాదు హౌసింగ్ బోర్డు చేపట్టిన ప్రతీ ప్రాజెక్టు కూడా విజయవంతం అయ్యింది.ఈ నేపథ్యంలోనే హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో చేపట్టి ప్రాజెక్టులకు ప్రజల నుంచి ఆదరణతో పాటు డిమాండ్ సైతం ఉన్న సంగతి తెలిసిందే.తాజాగా క్యూర్ పరిధిలో చేపట్టబోయే ఈ ప్రాజెక్టులో కూడా ప్రజలను కూడా భాగస్వామ్యులను చేయాలన్న ఆలోచనతో, ప్రజల నుంచి అందే సూచనలతోనే ఈ పథకానికి పేరును కూడా ఖరారు చేయాలని నిర్ణయించినట్లు హౌసింగ్ బోర్డు ఎండీ వీపీ గౌతం పేర్కొన్నారు.

### ఈనెల 28లోపు మంచి పేరు సూచించాలి

మంచి పేరు సూచించాలని ఆసక్తి కలిగిన వారు ఈ నెల 28 వరకు సోషల్ మీడియాలో నిర్వహించే పోటీలో పాల్గొనాలని హౌసింగ్ బోర్డు ఎండీ వీపీ గౌతం పేర్కొన్నారు.ప్రజలు సూచించిన పేర్లలో ఉత్తమమైనదిగా ఎంపికైన దానికి లక్ష రూపాయలను బహుమతిగా ఇస్తామని తెలిపారు. హౌసింగ్ డిపార్ట్ మెంట్‌కు చెందిన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పోటీలో పాల్గొనవచ్చని వెల్లడించారు.

క్యూర్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎల్ ఐజి ప్లాట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందిస్తున్నామని, ఇందుకు అవసరమైన భూములను ఇప్పటికే గుర్తించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి లాటరీ పద్ధతిలో ఇండ్లను కేటాయిస్తామని, పూర్తి విధివిధానాలను త్వరలోనే ప్రకటిస్తామని హౌసింగ్ బోర్డు ఎండీ వీపీ గౌతం తెలిపారు.

# దేశ రాజధాని ఢిల్లీని ముంచెత్తిన దుమ్ము తుపాను

ఉరుములతో కూడిన వర్షం కురవడంతో ఎండ తీవ్రత నుంచి ప్రజలకు తాత్కాలిక ఉపశమనం లభించింది. ఈ దుమ్ము తుపాను కారణంగా పలు ప్రాంతాల్లో ఎదురుగా ఉన్నవి కూడా కనిపించలేదు. గురుగ్రామ్‌లో ప్రారంభమైన ఈ తుపాను క్రమంగా ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్ పరిసర ప్రాంతాలకు విస్తరించింది. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించిన వివరాల ప్రకారం, కొన్ని ప్రాంతాల్లో గాలి వేగం గంటకు 90 నుంచి 100 కిలోమీటర్ల వరకు నమోదైంది. దీని ఫలితంగా వ్యవసాయ భూముల వంటి ప్రాంతాల్లో ఉష్ణోగ్రత 39.8 డిగ్రీల సెల్సియస్ నుంచి ఏకంగా 28.8 డిగ్రీలకు పడిపోయింది.

ఈ వాతావరణ మార్పులకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఐఎండీ ఢిల్లీ-ఎన్‌సీఆర్‌కు ఆరెంజ్, రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే కొద్ది గంటల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 80-100 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ప్రజలు ఇళ్లకే పరిమితం కావాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచించారు. రానున్న రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 39-41 డిగ్రీల మధ్య నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది.

# మరో తిమింగలంపై ఏసీబీ వల

కేసుల్లో లంచగొండి అధికారులను జైలుకు కూడా పంపిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఇటీవల పైస్థాయిలో ఉన్న ఉన్నతాధికారులు కూడా ఏసీబీ వలకు చిక్కడం తీవ్ర దుమారం రేపుతోంది. తాజాగా నిజామాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కొమ్మూరి మల్లారెడ్డి కూడా ఏసీబీ వలలో పడ్డారు.కొమ్మూరి మల్లారెడ్డికి ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు నిజామాబాద్, హైదరాబాద్‌లలో మంగళవారం ఉదయం నుంచి సోదాలు చేపట్టారు. నిజామాబాద్‌లోని ప్రగతి నగర్‌లో ఉన్న మల్లారెడ్డి అద్దె ఇంటితోపాటు ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆఫీస్ హైదరాబాద్ మచ్చ బొల్లారంలో ఉన్న ఇల్లు, ఆయన బంధువుల ఇళ్లపై మొత్తంగా 11 ప్రాంతాల్లో ఒకేసారి 11 మంది టీమ్‌లు దాడులు నిర్వహించాయి. ఉదయం నుంచి లెక్కలు తీసిన ఏసీబీ అధికారులు భారీగా ఆయనకు అక్రమాస్తులు ఉన్నట్లు గుర్తించారు.కొమ్మూరి మల్లారెడ్డికి 4 ఇళ్లు ఉన్నట్లు ఏసీబీ అధికారులు తేల్చారు. ఒక వాణిజ్య భవనంతోపాటు 8 ఖాళీ ప్లాట్లు 10.23 ఎకరాల వ్యవసాయ భూమి కూడా ఆయనకు ఉన్నట్లు గుర్తించారు. ఇక మల్లారెడ్డి వద్ద సుమారు రూ.3.31 లక్షల నగదు దొరకగా బ్యాంక్ డిపాజిట్ల కింద మరో రూ.50 లక్షలు ఉన్నట్లు వెల్లడైంది. మల్లారెడ్డి భార్య, కుటుంబ సభ్యుల పేర్లపై 3 బ్యాంకు లాకర్లు ఉన్నాయని ఏసీబీ తనిఖీల్లో తేలింది.ఇక కొమ్మూరి మల్లారెడ్డిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు ఆయనను నిజామాబాద్ నుంచి హైదరాబాద్‌కు తరలించారు. ఈ అక్రమాస్తుల విచారణలో భాగంగా మల్లారెడ్డి, అతడి కుటుంబ సభ్యుల పేర్ల మీద ఉన్న బ్యాంకు లాకర్లను త్వరలోనే తెరవనున్నారు. ఈ సోదాల్లో గుర్తించిన మొత్తం ఆస్తుల విలువ ప్రభుత్వ లెక్కల ప్రకారమే సుమారు రూ.3 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. కానీ మార్కెట్ విలువ ప్రకారం ఇది అనేక రెట్లు ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ఇక ప్రస్తుతం ఏసీబీ అదుపులో ఉన్న మల్లారెడ్డిని నేడు కోర్టులో హాజరుపరచనున్నారు.

# దేశంలో 109 కోట్లు దాటిన ఇంటర్నెట్ యూజర్లు

మొత్తం ఇంటర్నెట్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 109.27 కోట్లకు చేరింది. 2025 డిసెంబర్ చివరి నాటికి ఈ సంఖ్య 102.86 కోట్లుగా ఉండగా, కేవలం మూడు నెలల్లోనే 6.24 శాతం వృద్ధి నమోదైంది.ట్రాయ్ నివేదిక ప్రకారం.. మొత్తం ఇంటర్నెట్ వినియోగదారులలో 104.62 కోట్ల మంది వైర్‌లెస్ (మొబైల్) ద్వారా, 4.65 కోట్ల మంది వైర్డ్ కనెక్షన్ల ద్వారా ఇంటర్నెట్ సేవలు పొందుతున్నారు. వీరిలో బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారుల సంఖ్య 106.58 కోట్లుగా ఉండగా, న్యారోబ్యాండ్ (56 కేబీపీఎస్ కంటే తక్కువ వేగం) సబ్‌స్క్రైబర్లు 2.69 కోట్లుగా ఉన్నారు. త్రైమాసిక ప్రాతిపదికన బ్రాడ్‌బ్యాండ్ సబ్‌స్క్రైబర్ల బేస్ 5.81 శాతం పెరగడం విశేషం.ఇంటర్నెట్‌తో పాటు మొత్తం టెలిఫోన్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య కూడా 133.05 కోట్లకు పెరిగింది. దీంతో దేశవ్యాప్తంగా టెలి-డెన్సిటీ (ప్రతి 100 మందికి ఉన్న ఫోన్ కనెక్షన్లు) గత త్రైమాసికంలోని 91.74 శాతం నుంచి 93.26 శాతానికి మెరుగుపడింది. వైర్‌లైన్ టెలి-డెన్సిటీ సైతం 3.33 శాతం నుంచి 3.38 శాతానికి పెరిగింది.వినియోగదారుల నుంచి వచ్చే సగటు నెలవారీ ఆదాయం (ఏఆర్‌పీయూ) కూడా టెలికాం సంస్థలకు సానుకూలంగా ఉంది. వైర్‌లెస్ సేవలకు సంబంధించి ఏఆర్‌పీయూ 0.76 శాతం పెరిగి రూ.196.04కి చేరింది. వార్షిక ప్రాతిపదికన చూస్తే ఇది 7.15 శాతం పెరుగుదల. అదేవిధంగా, వినియోగ సమయం (ఎంఓయూ) కూడా స్వల్పంగా పెరిగి నెలకు సగటున 1,017 నిమిషాలకు చేరింది.టెలికాం రంగం వృద్ధి ప్రభుత్వ ఆదాయానికి కూడా ఊతమిచ్చింది. 2026 మార్చితో ముగిసిన త్రైమాసికంలో టెలికాం కంపెనీల నుంచి లైసెన్స్ ఫీజు (ఎల్ఎఫ్) రూపంలో ప్రభుత్వానికి రూ.6,936 కోట్ల ఆదాయం లభించింది. అంతకుముందు త్రైమాసికంలో ఇది రూ.6,733 కోట్లుగా ఉంది. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అనుమతి పొందిన 917 ప్రైవేట్ శాటిలైట్ టీవీ ఛానెళ్లు దేశంలో కార్యకలాపాలు సాగిస్తున్నాయని కూడా ట్రాయ్ తన నివేదికలో పేర్కొంది.

# ఏసీబీ చేతిలో అవినీతి తిమింగళం

**హైదరాబాద్ :** తెలంగాణలో అవినీతి తిమింగలాల వేటను యాంటీ కరప్షన్ బ్యూరో మరింత ఉధృతం చేసింది. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే నమ్మదగిన సమాచారంతో నిజామాబాద్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె. మల్లా రెడ్డిని లక్ష్యంగా చేసుకుని ఏసీబీ అధికారులు మంగళవారం ఉదయం ఏకకాలంలో మెరుపు దాడులు ప్రారంభించారు. మల్లా రెడ్డి అక్రమాస్తుల గుట్టు రట్టు చేసేందుకు ఏసీబీ ఏకంగా 11 ప్రత్యేక బృందాలను రంగంలోకి దించింది. హైదరాబాద్‌లోని మాచ బొల్లారంలో ఉన్న ఆయన నివాసంతో పాటు నిజామాబాద్‌లోని ఆయన కార్యాలయం, నివాసాలపై అధికారులు విరుచుకుపడ్డారు. వీటితో పాటు మల్లా రెడ్డికి అత్యంత ఆప్తులు, కుటుంబ సభ్యులు, బంధువులు, బినామీలుగా అనుమానిస్తున్న వారి ఇళ్లు, వ్యాపార సంస్థల్లోనూ ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు.తన అధికారిక ఆదాయ వనరులకు మించి మల్లా రెడ్డి భారీగా ఆస్తులను కూడబెట్టారనే బలమైన ఆరోపణలు, ఫిర్యాదుల ఆధారంగా ఏసీబీ ఈ కేసు నమోదు చేసింది. ప్రాథమిక దర్యాప్తులో ఆయన పెద్ద ఎత్తున అక్రమ సంపాదనకు పాల్పడినట్లు ఆధారాలు లభించడంతో, కోర్టు అనుమతితో ఈ సర్ప్రైజ్ రైడ్స్ ప్లాన్ చేశారు. సోదాల సందర్భంగా అధికారులు ల్యాండ్ డాక్యుమెంట్లు, బ్యాంక్ పాస్‌బుక్కులు, బంగారు ఆభరణాలు, భారీగా నగదును గుర్తించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువ, ల్యాండ్ డాక్యుమెంట్లు, బ్యాంకు లాకర్ల వివరాలు మరియు ఇతర ఆర్థిక లావాదేవీల రికార్డులను ఏసీబీ అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. మల్లా రెడ్డి సర్వీస్ కాలంలో సంపాదించిన చట్టబద్ధమైన ఆదాయానికి, ప్రస్తుతం దొరికిన ఆస్తుల విలువకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని లెక్కగట్టే పనిలో అధికారులు నిమగ్నమయ్యారుఒక కీలక జిల్లాకు ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న అధికారి నివాసాలపై ఈ స్థాయిలో ఏసీబీ దాడులు జరగడం కలకలం రేపుతోంది. సోదాలు పూర్తిగా ముగిసిన తర్వాత మల్లా రెడ్డి అక్రమాస్తుల అసలు విలువ ఎంత? ఎక్కడెక్కడ బినామీల పేర్లతో ఆస్తులు కొనుగోలు చేశారు? అనే పూర్తి వివరాలను అధికారికంగా ప్రకటిస్తామని ఏసీబీ ఉన్నతాధికారులు తెలిపారు. అక్రమాలు రుజువైతే ఆయనపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రభుత్వం మెడికల్ కళాశాల అడ్డుకున్న

# చంద్రబాబు గో బ్యాక్

- పశ్చిమ ప్రాంత ప్రాజెక్టులు చంద్రబాబుకు పట్టవా...
- పశ్చిమ ప్రాంత అభివృద్ధికై స్పష్టమైన హామీ తర్వాతే కర్నూలుజిల్లాలో చంద్రబాబు పర్యటించాలి
- పశ్చిమ ప్రాంత అభివృద్ధిపై స్పష్టత ఇవ్వకపోతే చంద్రబాబు పర్యటన అడ్డుకుంటాం.....
- పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బాబు...




**ఎమ్మిగనూరు** ఎమ్మిగనూరు కర్నూలు పశ్చిమ ప్రాంత అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన ప్రభుత్వ మెడికల్ కళాశాల ను అడ్డుకున్న చంద్రబాబు అడుగుపెట్టడానికి అర్హత లేదని పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మహేంద్ర బాబు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక న్యూడెమోక్రసీ కార్యాలయం లో వారు మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతం దశాబ్దాల కాలం నుంచి ఎంతో వెనుకబడింది అని విజన్ అని చెప్పుకునే వ్యక్తికి పశ్చిమ ప్రాంత అభివృద్ధి ఎందుకు చేయట్లేదని ప్రశ్నించారు. పశ్చిమ ప్రాంత ప్రజల ఆరోగ్యాలరీత్యా గత ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీని మంజూరు చేస్తే ఆ కాలేజీని ప్రైవేటుపరం చేసి పశ్చిమ ప్రాంత ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడటం చాలా దారుణమని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రభుత్వ ఆధీనంలో నడుపుతామని హామీ ఇచ్చిన తర్వాతనే పశ్చిమ ప్రాంతంలో చంద్రబాబునాయుడు అడుగు పెట్టాలని డిమాండ్ చేశారు. పశ్చిమ ప్రాంతంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తున్నారని చాలా దారుణమని అన్నారు. తక్షణమే నారా చంద్రబాబు నాయుడు పశ్చిమ ప్రాంత అభివృద్ధి కోసం స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రేపు జరగబోయే చంద్రబాబు నాయుడు పర్యటనను పశ్చిమ ప్రాంత రైతుల అభ్యున్నతి కోసం పశ్చిమ ప్రాంతా విద్యారంగ అభివృద్ధి కోసం ఖచ్చితంగా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు పట్టణ కార్యదర్శి నరసింహారెడ్డి, నాయకులు వినోద్, సాయి, గోవర్ధన్, ధనుష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బద్వేలు నియోజకవర్గంలో డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి సుడిగాలి పర్యటనలు

**- పలువురు టిడిపి నాయకులను కలుస్తున్న సూర్యనారాయణ రెడ్డి**



**బద్వేలు** బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు బద్వేలు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా సూర్యనారాయణ రెడ్డి పేరు దాదాపు ఖరారు కావడంతో అన్ని మండలాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను కలుసుకుంటున్నారు బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మరింత బలంగా ఉండడం కోసం ఆయన ఈ పర్యటనలు మొదలుపెట్టారు అందులో భాగంగా ×పోరుమామిళ్ళలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి యనమల సుధాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బద్వేల్ నియోజకవర్గం,పోరుమామిళ్ళ పట్టణంలోని వారి నివాసంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, మాజీ సర్పంచ్ యనమల సుధాకర్ ని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ పార్టీ ఆశయాలను బలోపేతం చేయడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి సమన్వయంతో పనిచేయాలని అభిప్రాయపడ్డారు. అనంతరం పార్టీ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాల ని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.ఇంకా పలువురు టిడిపి నాయకులు కలిశారు పార్టీ కోసం మరింత కష్టపడి ముందుకు పోతామని వచ్చే ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం చేసి బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎవరు వేస్తామని సూర్యనారాయణ రెడ్డి వారిని కోరారు

## కడిగిన ముత్యం అయినందునే వైయస్ జగన్ బయటే ఉన్నారు లోకేష్

**- వైయస్ జగన్ పై నీచ భాష వాడడానికి నానాజీ నీవెంత,నీ బ్రతుకెంత.**

**- తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెద్యం.**



**కడప** వైయస్ జగన్ కడిగిన ముత్యం లాంటి స్వచ్ఛమైన వారైనందునే,ఎలాంటి తప్పులు చేయనందునే జైలుకు వెళ్లకుండా బయటే ఉన్నారని... ప్రతీకార రాజకీయాలు చేస్తే జగన్ బయట ఉండేవారు కాదని మంత్రి నారా లోకేష్ చింతామణి శ్రీరంగనీతులు చెప్పడం సిగ్గుచేటని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గం పరిశీలకుడు రెద్యం వెంకటసుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.కడప నగరంలోని వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో మంగళవారం రెద్యం విలేకరులతో మాట్లాడుతూ లోకేష్ ప్రతీకార రాజకీయాలు చేయలేదంటూ తనకు తానే సర్టిఫికెట్ ఇచ్చుకోవడం తనను తానే పొగుడుకున్నట్లు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ స్వగృహాలపై టీడీపీ,కూటమి నేతలు దాడులు చేసి,వాహనాలను ధ్వంసం చేసి,ఇల్లు తగలబెట్టి, పెట్రోలు బాంబులు వేసి తిరిగి అంబటి, జోగి పైనే కేసులు పెట్టి జైల్లోకి పంపడం...లేని మద్యం స్కామ్ ను సృష్టించి వైఎస్ఆర్సిపి అతి ముఖ్య నేతలను, వైయస్ జగన్ ఆప్తులను చివరకు అధికారులను సైతం అక్రమ కేసులు పెట్టించడం,విచారణ పేరుతో వేధించడం, జైల్లోకి పంపడం ప్రతికార రాజకీయాలు కాదా? లోకేష్ అంటూ ఆయన సూటిగా ప్రశ్నించారు.రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో వైఎస్ఆర్సిపి నేతలను వేధించడం,జైల్లోకి పంపడం, దాడులు చేయడం,హత్యలు చేయించడమే పనిగా పెట్టుకున్న లోకేష్ తాను సచ్చీలుడనని నిస్సిగ్గుగా చెప్పుకోవడం సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు. వైయస్ జగన్ భారతదేశంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన నేతల్లో ఒకరిని,టి.డి.పి, జనసేన,బిజెపి పార్టీలన్నీ ఒక్కటై మూకుమ్మడిగా పోటీ చేసినా,అమలు కాని హామీలు ఇచ్చినా,ఎన్నికల్లో జగన్ పై గ్లోబల్స్ కు మించి విషం చిమ్మినా 40శాతం ఓట్లు సాధించిన దమ్మున్నోడు జగన్ కాదా? అని ఆయన ప్రశ్నించారు.అలాంటి ప్రజాదరణ కలిగిన నేత వైయస్ జగన్ పై కాకినాడ రూరల్ జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీ దిగజారుడు,నీచ భాష మాట్లాడడం సిగ్గుచేటని.. జగన్ ను విమర్శించడానికి నానాజీ నీవెంత,నీ బ్రతుకెంత అని ఆయన మండిపడ్డారు.తక్షణం వైయస్ జగన్ కు నానాజీ బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి ఎమ్మెల్యేల అరాచకాలు నీచంగా తయారయ్యాయని ఏమి మాట్లాడుతున్నారో అర్థం కాని పరిస్థితికి చేరారని ఆయన నిశితంగా విమర్శించారు. సాయి కృష్ణ లాకప్ డెత్ పై, క్రాంతి బలన్మరణం పై ప్రజల్లో పెరుగుతున్న ఆగ్రహ జ్వాలలను దారి మళ్లించేందుకు కూటమినేతలు కుట్రలు చేస్తున్నారని,అందులో భాగంగానే జగన్ పై నానాజీ నీచ భాషతో దుర్భసలాడారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా కూటమినేతలు నీచ రాజకీయాలు మానుకోకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని రెద్యం తీవ్రంగా హెచ్చరించారు.

## బురద రోడ్డే దిక్కు.. గోపాలపురం రోడ్డు అధ్వానం




**గోకవరం** గోపాలపురం గ్రామానికి వెళ్లే రహదారి పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. ఏళ్లుగా మరమ్మతులు లేక రోడ్డు అంతా గుంతలమయమైంది. వర్షం పడితే చాలు రోడ్డు మొత్తం బురదతో నిండిపోయి చెరువులా మారుతోంది.23-06-2026న తీసిన ఫోటోలో రోడ్డుపై నిలిచిన నీరు, పెద్ద గుంతలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ద్విచక్ర వాహనాలు జారిపడటం, ఆటోలు బురదలో కూరుకుపోవడం మామూలైంది.అవస్థలు పడుతున్న ప్రజలుబడికి వెళ్లే పిల్లలు బురదలో పడుతూ వెళ్తున్నారు. రైతులు పండించిన పంటను మార్కెట్‌కు తరలించలేక ఇబ్బందులు పడుతున్నారు. గర్భిణులు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు ఆస్పత్రికి వెళ్లాలన్నా ఈ బురద రోడ్డే దిక్కు.అధికారులు స్పందించాలిఇప్పటికే పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతులు ఇచ్చామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే స్పందించి గోపాలపురం రోడ్డుకు కొత్త బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే రోడ్డుపై ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నారు.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ సమస్యపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఈస్ట్ మారేడ్‌పల్లి ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ ఇనిస్టిట్యూట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం ఈస్ట్ మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ ఇనిస్టిట్యూట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదులు, ల్యాబ్‌లను పరిశీలించి అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడారు.కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్, ఇతర అధ్యాపకులు ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలు తీసుకువచ్చారు. కళాశాలకు ఒక బోర్‌వెల్ ఏర్పాటు చేయాలని, ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని,అంతర్గత రహదారులు వేయాలని, కళాశాల సుందరీకరణకు నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నారని, ఎన్ని నిధులైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, ఆ స్ఫూర్తితో ఈ కళాశాలకు కావాల్సిన మౌలిక వసతులన్నీ ప్రాధాన్యత క్రమంలో కల్పిస్తానని సిబ్బందికి, విద్యార్థులకు హామీ ఇచ్చారు. మన పిల్లలకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించి, వారిని రేపటి అద్భుతమైన ఇంజనీర్లుగా తీర్చిదిద్దాలని, మీ కృషికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు.విద్యార్థులు కష్టపడి చదవాలని, మీ వెనుక తెలంగాణ ప్రభుత్వం అండగా ఉందని, మీ భవిష్యత్తును బంగారుమయం చేయడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్,అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఫిలింనగర్ అభయాంజనేయ స్వామి దేవస్థానం భూమి వివాదం

స్వామివారి పేరుతోనే 2,750 గజాల భూమిని నమోదు చేస్తామని డీఎస్ఆర్ గ్రూప్ తరఫున సుధాకర్ రెడ్డి గతంలో స్టాంప్ పేపర్‌పై హామీ ఇచ్చారని పీఠాధిపతులు, హిందూ సంఘాల నాయకులు గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం ఆ భూమిని దేవస్థానం పేరుతో కాకుండా ఎండోమెంట్స్ శాఖ పేరుతో నమోదు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ పీఠాధిపతులు, హిందూ సంఘాల ప్రతినిధులు జూబ్లీహిల్స్‌లో మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి నివాసానికి వెళ్లి తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. అనంతరం ఆయన నివాసం ముందు శాంతియుత నిరసన చేపట్టారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు రంజిత్ రెడ్డి ఇంటి వద్ద భారీ భద్రతను ఏర్పాటు చేశారు.

## కొండగట్టులో టికెట్ కౌంటర్ నిర్వహణ వివాదం

**జగిత్యాల** కొండగట్టు అంజన్న ఆలయంలో టికెట్ కౌంటర్ నిర్వహణపై వివాదం రేగింది. ఆలయ ఈఓ వ్యక్తిగత డ్రైవర్గా పనిచేస్తున్న వ్యక్తి టికెట్ కౌంటర్ వద్ద విధులు నిర్వహిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.వీడియోలో సదరు వ్యక్తి "ఈఓ సార్ చెప్పడంతో టికెట్లు అమ్ముతున్నాను" అని చెప్పినట్లు వినిపిస్తోంది. దీంతో ఆలయ ఆదాయానికి సంబంధించిన నగదు లావాదేవీల బాధ్యతలను ప్రైవేట్ వ్యక్తికి ఎలా అప్పగించారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రతిరోజూ వేలాది రూపాయల ఆదాయం వచ్చే కౌంటర్ వద్ద ప్రైవేట్ వ్యక్తి విధులు నిర్వహించడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.

## ఎర్రంపాలెం తారు రోడ్డు నాణ్యతపై పంచాయతీరాజ్ కార్యాలయంలో ఫిర్యాదు

**- డైరెక్ట్‌గా అధికారులకు వినతిపత్రం అందజేసిన చక్రవర్తి**

**- 15 రోజుల్లో క్వాలిటీ కంట్రోల్ పరీక్షలు చేయాలని వినతి పత్రం అధికారులకు అందజేత**

**గోకవరం** గోకవరం మండలం ఎర్రంపాలెం గ్రామంలో ఇటీవల వేసిన తారు రోడ్డు నాణ్యతపై స్థానికులు సోమవారం పంచాయతీరాజ్ శాఖ కార్యాలయానికి వెళ్లి అధికారులకు ఫిర్యాదు చేశారు. రోడ్డు నిర్మాణంలో ప్రమాణాలు పాటించలేదని, వాడిన మెటీరియల్ నాణ్యతపై అనుమానాలు ఉన్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు.అధికారులు ఫిర్యాదును స్వీకరించి 23.06.2025 తేదీ స్టాంప్, సంతకంతో కూడిన రిసీవ్డ్ కాపీని ఫిర్యాదుదారులకు అందజేశారు.ఫిర్యాదుదారులు అధికారులను 15 రోజుల్లోపు క్వాలిటీ కంట్రోల్ బృందంతో రోడ్డు నాణ్యత పరీక్షలు నిర్వహించి, నివేదిక ఇవ్వాలని కోరారు. నిర్ణీత గడువులోగా చర్యలు తీసుకోనిపక్షంలో ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వినతిపత్రంలో తెలిపారు.ప్రజాధనంతో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకత ఉండాలని వాహనాదదారులు కోరుతున్నారు.

## అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం

**- క్రీడాకారులు, క్రీడాభిమానులకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు**

**హైదరాబాద్** ప్రపంచంలోనే అతి పెద్ద క్రీడా మహోత్సవమైన ఒలింపిక్స్కు ప్రతీకగా నిర్వహించే అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా క్రీడాకారులు, క్రీడాభిమానులకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రపంచ వ్యాప్తంగా క్రీడాకారుల మధ్య ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వ భావాలను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

క్రీడా నైపుణ్యాలను ప్రోత్సహించడంతో పాటు ఈ దినోత్సవం సందర్భంగా లింగ, వయసు, సామర్థ్యాల పరంగా ఎలాంటి వివక్ష లేకుండా క్రీడా రంగంలో సమాన అవకాశాలు కల్పించే వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.
కృషి, పట్టుదల, క్రమశిక్షణ, ఐక్యత, శాంతికి ప్రతీకగా నిలుస్తున్న ఈరోజున క్రీడాకారులు తమ లక్ష్యాల సాధన కోసం నిరంతరం శ్రమిస్తూ ముందుకు సాగాలని సూచించారు. అలుపెరగని ప్రయత్నమే నిజమైన విజయానికి నాంది పలుకుతుందని, క్రీడారంగంలో ఎదురయ్యే ప్రతి సవాలును ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో అధిగమిస్తూ, ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయడానికి అంతర్జాతీయ ఒలింపిక్స్ దినోత్సవం ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు.

## ఈనెల 25న తుంగభద్ర డ్యామ్ నూతన గేట్ల ప్రారంభం.

**కర్నూలు** తుంగభద్ర డ్యామ్ నూతన గేట్లు ఈ నెల 25 న ప్రారంభం కానున్నాయి.ఈ కార్యక్రమానికి ఏపీ, తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, డికె శివకుమార్ హాజరుకానున్నారు. డ్యామ్ పాత గేట్లు తొలగించి అధికారులు ఇటీవలే కొత్తగేట్లు అమర్చారు. డ్యామ్ 19వ గేటు రెండేళ్ల క్రితం నీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. నిపుణుల సూచనలతో మొత్తం 33 గేట్లు, చైన్లు తొలగించారు. తుంగభద్ర డ్యామ్ కు కొత్తగేట్ల ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం నిధులిచ్చింది.

## సిరివాక ప్రాంతంలో పులి సంచారం

**- అధికారుల అప్రమత్తం**

**ఏలూరు** గత కొంతకాలంగా అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణలో ఉన్న పులి, తాజాగా నది దాటి పోలవరం జిల్లా నుండి ఏలూరు జిల్లా పరిధిలోకి ప్రవేశించిందని . ప్రస్తుతం ఇది సిరివాక పరిసర ప్రాంతాలలో ఉన్నట్లు అటవీ శాఖాధికారులు గుర్తించారని జిల్లా అటవీ శాఖాధికారి సందీప్ రెడ్డి చెప్పారు.ప్రస్తుతం అటవీ శాఖకి చెందిన అధికారులు, సిబ్బంది అందరూ కొరుటూరు ప్రాంతంలోనే రాత్రి బస చేసి పరిస్థితిని నిరంతరం గమనిస్తున్నారన్నారు. పులిని పట్టుకోవడానికి వీలుగా నదీ తీరం వెంబడి (ఖీతిలవతీ ఃజీనిని) వేర్వేరు టీమ్లను ఏర్పాటు చేసి, అవసరమైన బోన్లు (అజీణవ), లాజిస్టిక్స్ మరియు వెటర్నరీ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగింది. పులి సమీప ప్రాంతాలకు వచ్చే అవకాశం ఉందా, దాన్ని ట్రాంక్విలైజ్ చేసేందుకు ఉన్న అవకాశాలపై వారు శ్రమిస్తున్నారన్నారు పులి సంచరిస్తున్న ప్రాంతంలో జనావాసాలు ఏవీ లేవని ఈ నేపథ్యంలో ప్రజలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని ప్రస్తుతం అది పాపికొండలు నేషనల్ పార్క్ పరిధిలోనే ఉంది కాబట్టి ప్రజలు ఆందోళన చెందకూడదని అధికారులు స్పష్టం చేశారు, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, మరియు అటవీ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం జిల్లా స్థాయిలో అలాగే మండల స్థాయిలో యంత్రాంగం అంతా చాలా అప్రమత్తంగా ఉన్నారన్నారు.
గ్రామస్తులు ఎవరూ కూడా అక్రమంగా నది పరివాహక ప్రాంతాలలో చేపల వేటకు గానీ, పశువుల మేతకు (ఉతీజీళితినిణ) గానీ వెళ్లకూడదని విజ్ఞప్తి చేశారు. అన్ని శాఖల అధికారులను, ప్రజలను అప్రమత్తం చేసి అటవీ శాఖ సిబ్బంది నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తున్నారన్నారు, భద్రతా కారణాల దృష్ట్యా, పేరంటపల్లి శివాలయం వరకు టూరిజం కార్యకలాపాలను ఒక మూడు రోజుల పాటు నియంత్రణలో ఉంచాల్సిందిగా జిల్లా అటవీ శాఖాధికారి నుండి టూరిజం డిపార్ట్మెంట్కు లేఖ పంపడం జరిగిందన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే దానం

**హైదరాబాద్** ఫిలింనగర్ గౌతమ్నగర్లో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలో హైదరాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఈ నెల 25వ తేదీ నుంచి ప్రజలంతా తమ ఓట్లను కాపాడుకునేందుకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీఎల్ఓలకు నిర్వహించే శిక్షణ కార్యక్రమాల్లో సభ్యులు పాల్గొని ఓటర్ల ధృవీకరణ ప్రక్రియను పరిశీలించాలని అన్నారు. ఎక్కడైనా లోపాలు కనిపిస్తే తమ దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకునేలా చూస్తామని తెలిపారు.

## విశాఖ ఫార్మా సిటీ అగ్ని ప్రమాద ఘటనపై సీఎం చంద్రబాబు విచారం

**- జిల్లా అధికారులతో మాట్లాడిన ముఖ్యమంత్రి**

**- బాధితులను ఆదుకోవాలని సీఎం ఆదేశం**

**అమరావతి** అనకాపల్లి జిల్లా పరవాడలోని ఫార్మా సిటీలోని దక్షిణ్ ఎనర్జీలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ఇద్దరు కార్మికుల మృతిపై సీఎం తన సంతాపం తెలియచేశారు. జిల్లా అధికారులతో మాట్లాడి ప్రమాదం జరిగిన తీరుపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఫార్మా సిటీ అగ్నిమాపక కేంద్రం నుంచి రెండు, పరవాడ నుంచి మరొక అగ్ని మాపక శకటాలు చేరుకుని మంటలు అదుపులోకి తెచ్చాయాని అధికారులు సీఎంకు వివరించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ కు తీవ్ర గాయాలు

**అనకాపల్లి** అనకాపల్లి జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. నక్కపల్లి, ఎం.ఆర్.ఓ.కార్యాలయం సమీపంలో ముందు వెళ్తున్న ట్రాక్టర్ ను కారు ఢీకొంది. ఘటన సమయంలో కారులో నలుగురు ప్రయాణీకులు వున్నారు. ఒక మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. మరో ముగ్గురికి స్వల్ప గాయాలు అయ్యాయి. వారిని నక్కపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కారు వైజాగ్ నుండి రాజమండ్రి వెళ్తుండగా ఘటన జరిగింది. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పరవాడ ఫార్మాసిటీలో అగ్నిప్రమాదం అత్యంత విషాదకరం

**- మంత్రి వాసంశెట్టి సుభాష్**

**అమరావతి** పరవాడ ఫార్మాసిటీలో అగ్నిప్రమాదం అత్యంత విషాదకరమని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆదేశించారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రమాద కారణాలపై సమగ్ర విచారణకు ఆదేశాలు ఇచ్చారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల అమలులో రాజీ లేదు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం . బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది . కార్మికుల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తాని అన్నారు.

## సంగం పెరుగు ప్యాకెట్లో ఎలుక




**వరంగల్** సంగం పెరుగు ప్యాకెట్ లో ఎలుక పిల్ల రావడం కలకలం రేపింది. వరంగల్ ఎస్ఆర్ఆర్తోట సమీపంలోని ఓ కిరాణా షాపులో ఒక వ్యక్తి పెరుగు పౌచ్ కొనుగోలు చేసాడు. పెరుగు ప్యాకెట్ కొనుగోలు చేసి ఇంటికి తీసుకెళ్లి కట్ చేయగా, అందులో చనిపోయిన ఎలుక పిల్ల కనిపించింది. సదరు వ్యక్తి వెంటనే కిరాణా యజమానిని నిలదీసి అధికారులకు ఫిర్యాదు చేసాడు. సమాచారం అందుకున్న అధికారులు రంగంలోకి దిగి, . కిరాణా షాపును పరిశీలించి, వెంటనే ఆ బ్యాచ్కి సంబంధించిన ప్యాకెట్ల అమ్మకాలు నిలిపివేశారు. జనగామలో 50 ప్యాకెట్లు, కరీమాబాద్, లక్ష్మీపురం మార్కెట్ ఏరియా, హనుమకొండ భవానీనగర్లోని షాపుల్లో ఆ బ్యాచ్కి చెందిన పెరుగు ప్యాకెట్లు సీజ్ చేసారు.ఆ బ్యాచ్కు సంబంధించిన పెరుగు అమ్మకాలు నిలిపివేసి శాంపిల్స్ను హైదరాబాద్ ల్యాబ్ పంపించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి తెలిపారు.

## మోసగించిన ఘటన పై ఇప్పటికే ఎ.ఎస్.ఐ. మురళిపై కేసు నమోదు

**విజయనగరం** పట్టణంకు చెందిన ఆకిర స్వాతిశ్రీ 2022 సం. జనవరి మాసంలో పూసపాటిరేగ పోలీసు స్టేషనులో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రస్తుతం పోలీసు కంట్రోల్ రూంలో ఎఎస్ఐగా పని చేస్తున్న బొండ మురళిపై చీటింగు కేసు గతంలోనే నమోదయ్యిందని, ఇప్పటికే అతడిపై శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు కూడా చేపట్టినట్లుగా జిల్లా పోలీసు కార్యాయం నుండి జూన్ 22న విడుదల చేసిన ఒక ప్రకనటలో తెలిపారు.విజయనగరం పట్టణంకు చెందిన ఆకిర స్వాతిశ్రీ తన బంధువు, ప్రస్తుతం పోలీసు కంట్రోల్ రూంలో ఎఎస్ఐగా పని చేస్తున్న బొండ మురళితో కుదిరిన అవగాహన ప్రకారం పూసపాటిరేగ మండలం కుమిలి రెవెన్యూ పరిధిలో సర్వే నం. 343/29ఎ లోగల తన పేరున గల 29.5 సెంట్లు భూమిని రిజిస్ట్రేషను చేయడం జరిగింది. ఈ వ్యవహారంలో ఎఎస్ఐ బొండ మురళి తనకు ఇవ్వాల్సిన పూర్తి నగదును ఇవ్వలేదని, తనను నమ్మించి, మోసగించి, తన స్వంత భూమిని రిజిస్ట్రేషను చేయించుకున్నాడని, బెదిరింపులకు పాల్పడుతున్నట్లుగా పూసపాటిరేగ పోలీసు స్టేషనులో 2022 సం. జనవరి మాసంలో ఆకిర స్వాతిశ్రీ ఫిర్యాదు చేయగా, అప్పటి పూసపాటిరేగ ఎస్ఐ ఆర్.జయంతి ఎఎస్ఐ బొండ మురళిపై చీటింగు కేసు నమోదు చేసారన్నారు. ఈ ఘటనలో ఎఎస్ఐ బొండ మురళిని అప్పటి జిల్లా పోలీసు అధికారి తాత్కాలికంగా విధుల నుండి తొలగించడంతోపాటు, శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు కూడా చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ వివాదం కోర్టు విచారణలో ఉందని జిల్లా పోలీసు కార్యాలయం నుండి విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

## వాగులో పడిన కారు..ప్రయాణికులకు స్వల్ప గాయాలు



**తిరువూరు** ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం (మం) వినగడవ-తోటమూల గ్రామాల మధ్య ధ్వంసమైన కట్టలేరు వాగుపై నుండి కారు కింద పడింది. అదుపుతప్పి వాగులో పడటంతో కారులోని ప్రయాణికులకు చిన్నపాటి గాయాలతో బయట పడ్డారు. స్థానిక ప్రజలు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

## ముత్యాల సునీల్ రెడ్డి నేతృత్వంలో
# బలోపేతం అవుతున్న కాంగ్రెస్

- కాంగ్రెస్ గూటికి చేరిన బీఆర్ఎస్ నేతలు
- అధికార పార్టీ వైపు ఆకర్షితులవుతున్న స్థానిక నేతలు
- బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ కండువాలతో సాదరంగా ఆహ్వానించిన ముత్యాల సునీల్ రెడ్డి



**భీంగల్ (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా,బాల్కొండ నియోజకవర్గంలో మళ్ళీ చేరికలు ఉపందుకున్నాయి,కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి సునీల్ కుమార్ మళ్ళీ కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు అందులో భాగంగానే నియోజకవర్గం లో అధికార పార్టీలోకి చేరికలు మొదలయ్యాయి.మంగళవారం ముచ్కూర్ సొసైటీ మాజీ చైర్మన్ వెంకటేష్,అలాగే బడా భీంగల్ గ్రామ పంచాయితీ 12వార్డ్ మెంబర్ మాంద్ర సుమన్ తో పాటు బిఆర్ఎస్ కార్యకర్తలు నెల్ల రంజిత్ , మూర్తి, మహేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డి కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు ఈ ఈ కార్యక్రమంలో భీంగల్ పార్టీ మండల అధ్యక్షులు మల్లెల లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముల్లగిరి గణేష్, మాజీ ఉప సర్పంచ్ రాగుల మోహన్, మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు మండల అధ్యక్షులు అరిగేలా జనార్దన్ ,3వార్డ్ కౌన్సిలర్ సతీష్ 7వార్డ్ కౌన్సిలర్ అంజుమ్ బడా భీంగల్ గ్రామ శాఖ అధ్యక్షులు స్వామి,గట్టు సతీష్, శ్రీధర్ గౌడ్,కోమటి శంకర్, కుమ్మరి శంకర్,తెడ్డు అశోక్,డి.మహేష్, సునీల్, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

## పిడిచెడ్ మూలవాగు విస్తీర్ణాన్ని
# తేల్చాలని ఇరిగేషన్ డీఈకి వినతి

- మాజీ జెడ్పీటీసీ పంగ మల్లేశం వినతిపత్రం సమర్పణ



**గజ్వేల్ ( ప్రశ్న న్యూస్ )** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం పిడిచెడ్ గ్రామంలోని మూలవాగు విస్తీర్ణం, సరిహద్దుల లెక్కింపుపై స్పష్టత ఇవ్వాలని కోరుతూ మాజీ జెడ్పీటీసీ పంగ మల్లేశం ఇరిగేషన్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు.పిడిచెడ్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ పంగ మల్లేశం, గజ్వేల్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డివిజనల్ ఇంజనీర్ (డీఈ)కు సమర్పించిన వినతిపత్రంలో పిడిచెడ్ గ్రామం నుంచి తోగుట వైపు వెళ్లే ప్రధాన రహదారిలోని కల్వర్టు వద్ద ఉన్న మూలవాగు అసలు విస్తీర్ణం ఎంత, ప్రస్తుతం నీటి ప్రవాహానికి అందుబాటులో ఉన్న వాగు స్థలం ఎంత అనే విషయాలను అధికారికంగా నిర్ధారించాలని కోరారు.అలాగే వాగు సరిహద్దులను ఖచ్చితంగా గుర్తించి, నీటి ప్రవాహ సామర్థ్యాన్ని అంచనా వేసి, వాగు విస్తీర్ణాన్ని అధికారికంగా ప్రకటించాలని ఇరిగేషన్ శాఖను ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే సర్వే నిర్వహించి నివేదిక విడుదల చేయాలని పంగ మల్లేశం కోరారు.

# రోడ్డుపై అపస్మారక స్థితిలో పడి ఉన్న వ్యక్తి మృతి.. కేసు నమోదు



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** లాలాపేట ఫ్లైఓవర్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో అపస్మారక స్థితిలో కనిపించిన ఓ గుర్తుతెలియని వ్యక్తి చికిత్స అనంతరం ఆస్పత్రి నుంచి వెళ్లిపోయి అనంతరం మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పోలీసుల వివరాల ప్రకారం, జూన్ 23వ తేదీ ఉదయం సుమారు 8:30 గంటల సమయంలో 40 నుండి 45 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి లాలాపేట ఫ్లైఓవర్ వద్ద రోడ్డుపై అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు సమాచారం అందింది. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు ఆ వ్యక్తిని పరిశీలించి, 108 అంబులెన్స్ సేవలకు సమాచారం అందించారు. అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకుని బాధితుడిని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. గాంధీ ఆస్పత్రిలో వైద్యులు చికిత్స అందించగా, కొంతసేపటి తర్వాత అతడు స్పృహలోకి వచ్చాడు. అయితే, వైద్యులు మరింత చికిత్స కోసం ఆస్పత్రిలోనే ఉండాలని సూచించినప్పటికీ, అతడు చికిత్స కొనసాగించేందుకు లేదా ఆస్పత్రిలో ఉండేందుకు నిరాకరించాడు. దీంతో వైద్యులు అతడిని డిశ్చార్జ్ చేశారు.అనంతరం అదే వ్యక్తి ఆస్పత్రి నుంచి వెళ్లిన తర్వాత వదిలిన ప్రదేశంలోనే మళ్లీ కుప్పకూలి మృతి చెందినట్లు సమాచారం అందింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి వివరాలు, మరణానికి గల ఖచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ ఎలక్ట్రానిక్ కళాశాలలో ఎమ్మెల్యే తనిఖీలు

- ఈస్ట్ మారేడ్‌పల్లి ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ ఇనిస్టిట్యూట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్
- గవర్నమెంట్ కళాశాలలో మౌళిక వసతుల పై విద్యార్థులను ఆరా తీసిన ఎమ్మెల్యే శ్రీగణేష్
- ఉపాధ్యాయుల బోధనా ఏ విధంగా ఉందో స్టూడెంట్స్ తో కాసేపు చిట్ చాట్ ఎమ్మెల్యే



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో గవర్నమెంట్ స్కూల్స్, కాలేజీల పని తీరు పై స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో కంటోన్మెంట్ లో నిన్న మంగళవారం ఈస్ట్ మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ ఇనిస్టిట్యూట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా తరగతి గదులు,ల్యాబ్‌లను పరిశీలించి అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడారు.కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్, వివిధ డిపార్ట్మెంట్ కి చెందిన అధ్యాపకులు ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలు తీసుకువచ్చారు.కళాశాలకుఅత్యవసరంగా ఒక బోర్‌వెల్ ఏర్పాటు చేయాలని,ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని, కాలేజీలో అంతర్గత రహదారులు వేయాలని,కళాశాల సుందరీకరణకు నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నారని,ఎన్ని నిధులైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని,ఆ స్ఫూర్తితో ఈ కళాశాలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పిస్తానని కళాశాల సిబ్బందికి,విద్యార్థులకు హామీ ఇచ్చారు.పిల్లలకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించి, వారిని రేపు అద్భుతమైన ఇంజనీర్లుగా తీర్చిదిద్దాలని, మీ కృషికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఆయన చెప్పారు.విద్యార్థులు కష్టపడి చదవాలని,మీ వెనుక తెలంగాణ ప్రభుత్వం అండగా ఉందని,మీ భవిష్యత్తును బంగారుమయం చేయడమే మా ప్రధాన లక్ష్యమని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు,స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## క్రషర్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ
# రిలే నిరాహార దీక్షలు

- మా భూముల వద్దకు మమ్మల్ని రానివ్వడం లేని రైతుల ఆందోళన
- క్రషర్ ఏర్పాటును రద్దు చేయాలని రైతుల డిమాండ్
- క్రషర్ ఏర్పాటు రద్దయ్యే వరకు పోరాటం ఆగదని రైతుల హెచ్చరిక



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని రావల్ కోల్ గ్రామంలో 111 సర్వే నెంబర్లు చేపడుతున్న క్రషర్ ఏర్పాటుకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమాలకు సిద్ధమయ్యారు. బేషరతుగా క్రషర్ ఏర్పాట్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు రిలే నిరాహార దీక్షకు దిగారు. క్రషర్ ఏర్పాటుకు అధికారులు అనుమతి ఇచ్చారని ఇక్కడికి ఎవరు రావద్దు అంటూ రైతులను వారి పొలాల వద్దకు వెళ్లనివ్వకుండా క్రషర్ నిర్వాహకులు దౌర్జన్యానికి పాల్పడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. క్రషర్ ఏర్పాటు వల్ల తమ సాగు భూములు దెబ్బతినడంతో పాటు పర్యావరణ కాలుష్యం పెరిగి జీవనాధారం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆందోళన



చెందుతున్నారు.

### క్రషర్ అనుమతులను రద్దు చేసే వరకు ఆందోళనలను కొనసాగిస్తాం

క్రషర్ అనుమతులను రద్దు చేసే వరకు ఆందోళనలను కొనసాగిస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు. కొన్ని ఏండ్ల కిందనే వ్యవసాయం చేసుకునేందుకు ప్రభుత్వం సర్వేనెంబర్ 111 లో స్థలం కేటాయించిందని రైతులు తెలిపారు. అప్పటినుండి ఇక్కడ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, కొత్తగా ఇక్కడ క్రషర్ ఏర్పాటుకు అధికారులు అనుమతులు ఇచ్చి తమ పొట్ట మీద కొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా క్రషర్ అనుమతులు రద్దు అయ్యే వరకు పోరాటం చేస్తామని రైతులు పేర్కొంటున్నారు.

### రైతులకు అనుకూలంగా నివేదికలు

సర్వేనెంబర్ 111 లో క్రషర్ ఏర్పాటుపై రైతుల నుండి వస్తున్న వ్యతిరేకత ను దృష్టిలో ఉంచుకొని మేడ్చల్ తహసిల్దార్ మైనింగ్ అధికారులు సైతం రైతులకు అనుకూలంగా నివేదికలు పంపినట్లు సమాచారం. 2019లో తీసుకున్న అనుమతులతో క్రషర్ ఏర్పాటుకు ఇప్పుడు ముందుకు రావడం.. ఆ ప్రాంతాన్ని చదును చేసేందుకు క్రషర్ యజమానులు ప్రయత్నాలు ప్రారంభించడంతో రైతులు దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. అంతేకాకుండా ఎన్నో ఏండ్ల నుండి సాగు చేసుకుంటున్న రైతులను క్రషర్ యజమానులు తమ పంట పొలాల వైపు రానివ్వకుండా అడ్డుకుంటుండడంతో రైతులలో ఆందోళన మరింత పెరుగుతుంది. దీంతో రైతులు గ్రామస్తులు, ఎంపీ ఈటల రాజేందర్ తో పాటు, జిల్లా కలెక్టర్ మను చౌదరికి వినతి పత్రాలను ఇచ్చారు. క్రషర్ ఏర్పాటు అనుమతిని రద్దు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. దీంతో మేడ్చల్ తహసిల్దార్ తో పాటు మైనింగ్ అధికారులు రైతులకు అనుకూలంగా జిల్లా కలెక్టర్ కు నివేదికలు ఇచ్చినట్లు సమాచారం.

## మహిళల ఆత్మగౌరవాన్ని పెంచే
# లక్ష్యంతో ఇందిరమ్మ చీరల పంపిణీ

- డాక్టర్ కోట నీలిమ

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆత్మగౌరవాన్ని పెంచే లక్ష్యంతో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ తెలిపారు. సనత్ నగర్ డివిజన్ లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో డీసీ సుజాత, డీపీవో మాలతి, సివో మన్నయ్యతో కలిసి స్థానిక మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రతి మహిళకు చీర అందించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ అయ్యేలా పారదర్శకంగా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కుటుంబ అభ్యున్నతిలో మహిళలే కీలకమని, భవిష్యత్ తరాల బాగు కోసం పిల్లలను చక్కగా చదివించాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటివి మహిళల పేరుతోనే మంజూరు చేస్తున్నారని, వారి అభ్యున్నతికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అర్హులైన వారందరికీ చీరలు పంపిణీ జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ మహమ్మద్ అజ్జు, రవికాంత్, ప్రమోద్, అడ్డుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖమ్మం ఘటన బాధిత బాలికను
# పరామర్శించిన ఎన్ హెచ్ ఆర్ సి కమిషన్

**హైదరాబాద్** నిమ్స్ ఆస్పత్రికి నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ చైర్మన్ విజయభారతి వచ్చారు. ఖమ్మం ఘటన బాధిత బాలికను పరామర్శించారు.విజయ భారతి మాట్లాడుతూ పాప పరిస్థితి అత్యంత దయనీయం గా ఉంది.వెన్ను ముక్క పూర్తిగా చితికి పోయిన కారణంగా పాప జీవితాంతం వీల్ చైర్ కే పరిమితం అవుతుందని డాక్టర్లు తెలియజేసారు. పాప ను నిమ్స్ డాక్టర్ల ప్రత్యేక బృందం అనుక్షణం పర్యవేక్షిస్తున్నారు. పాప పూర్తి ఆరోగ్య పరిస్థితి సమగ్రంగా రిపోర్ట్ తీసుకున్నాము. పాప తల్లిదండ్రులు నిరక్ష్యారాస్యులు. ఎలా పాప ను జీవితాంతం చూసుకుంటావు అన్న ప్రశ్న కు ప్రభుత్వం సహాయం కావాలని బదులోచిందని అన్నారు.సంఘటన జరిగిన భవనం, స్థలాన్ని సందర్శిస్తాము.సమగ్ర నివేదిక తో ఢిల్లీ కి వెళ్ళాక పాప విషయం లో ఒక నిర్ణయానికి వస్తాం. పాపకు జరిగిన అన్యాయం ఆమె మీద జరిగిన క్రూరమయిన దాడి ని ఖండిస్తున్నాం. నేరస్థులకు శిక్ష ఖచ్చితంగా పడుతుంది. పాప కు న్యాయం చేసేంతవరకు వరకు నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ పాపకు అండగా ఉంటుందని అన్నారు.

# యూరియా యాప్ నిరసన

**హైదరాబాద్** మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆయన నివాసానికి చేరుకున్న పోలీసులు.. ఆయనను ఇంటి నుంచి బయటకు రాకుండా గృహ నిర్బంధంలో ఉంచారు. వివరాల్లోకి వెళితే... 'యూరియా యాప్' వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ యాప్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా తాడ్వాయి మండలంలో ఒక భారీ రైతు ధర్నా చేపట్టాలని నిర్ణయించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి సురేందర్ ఆధ్వర్యంలో వేలాది మంది రైతులు ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. ఈ ధర్నాలో పాల్గొనేందుకు తన నివాసం నుంచి బయల్దేరేందుకు వేముల సిద్ధమవగా... పోలీసులు ఆయనను నిలువరించారు. ఆయనను గృహ నిర్బంధం చేశారు.

## గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు
# కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

- కల్తీ మద్యం విక్రయాలపై ప్రత్యేక నిఘా అవసరం
- ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎక్సైజ్ శాఖ పనిచేయాలి
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎక్సైజ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ ఎక్సైజ్ శాఖ సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ శ్రీనివాస్‌తో పాటు శాఖ సిబ్బంది హాజరయ్యారు. సమావేశంలో గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా మరియు విక్రయాలపై కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అలాగే కల్తీ మద్యం తయారీ, నిల్వలు, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అక్రమ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.ఎక్సైజ్ శాఖ విధులు నిర్వర్తించే సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, ప్రజల భద్రత మరియు ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.అక్రమ మాదకద్రవ్యాలు, కల్తీ మద్యం నిర్మూలనలో ఎక్సైజ్ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు.

## నీటి లభ్యత ఉన్న రైతులు
# సన్న వడ్లను పండించాలి



**సిద్దిపేట** జిల్లాలో ఎల్ నీనో ప్రభావం మొదలైందని నీటి లభ్యత ఉన్న రైతులు సన్న వడ్లను పండించాలని కలెక్టర్ కె. హైమావతి అన్నారుకలెక్టర్ మాట్లాడుతూ వర్ష బావ లోటు ఉన్న ప్రాంతాల్లో పప్పు దినుసులు, కూరగాయలు మాత్రమే వెయ్యాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి జిల్లా రైతాంగానికి విజ్ఞప్తి చేశారు.మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల రైతువేదికలో వ్యవసాయ శాఖ వారు నిర్వహించిన విత్తన మేళ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా అన్ని రైతు వేదికలలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి రాష్ట్ర రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర మొత్తంలో అన్ని రైతు వేదికలలో సబ్సిడీతో జూన్ నేటి నుండి జూన్ 30 వరకు విత్తనాల పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.భారత వాతావరణశాఖ ఎల్ నీనో ప్రభావం మొదలైందని హెచ్చరించడం జరిగిందని దీని వలన వర్షాభావ పరిస్థితులు ఉంటాయని అనుకూలమైన వర్షాలు ఉండవని ఎక్కువ శాతం రైతులు వరి పండిస్తున్నారని దీనికి సక్రమమైన సమయంలో వర్షాలు లేకపోవడం వలన పంట ఎండిపోయి దిగుబడి తగ్గుతుందని కాబట్టి వ్యవసాయ శాస్త్రవేత్తలు కొన్ని రకాల విత్తనాలను ఎంపిక చేస్తారని నీటి పారుదల ఎక్కువ ఉన్న రైతులు సన్న వరి పండించాలని ఏడు రకాల సన్నవడ్ల విత్తనాలను వేసుకోవాలని సూచన చేయడం జరిగింది. వర్షా భావ పరిస్థితిలో ఉన్న ప్రాంతాల్లో పప్పు దినుసులు, నూనె గింజలు, కంది, మినుము, పెసర, మిల్లెట్స్, కూరగాయలు ఇలాంటివి అన్ని కూడా పండించాలి తెలియజేయడం జరిగిందని తెలిపారు. వర్షాబావ పరిస్థితిలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికీ కూడా నారుమడులు కూడా వేసుకోలే కాబట్టి మనకున్న వనరులను దృష్టిలో ఉంచుకొని వాతావరణం అనుకూలించే పంటలను పండించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేయడం కోసం అన్ని రైతువేదిక లో విత్తనాలు కొనుగోలు చేయడం జరుగుతుందని విత్తన మేళ ఈరోజు నుండి 30వ తారీకు వరకు కొనసాగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.క్లస్టర్ పరిధిలోని రైతు చిన్ని శ్రీనివాస్ రెడ్డి 10 ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో పూర్తి సంప్రదాయబద్ధంగా ఏలాంటి రసాయనాలు వాడకుండా పండిస్తున్న అరటి, పొప్పాయి, కోకో, మునగ తోటలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వ్యవసాయ క్షేత్రంలో కలియ తిరిగారు. రసాయనాలు వాడకుండా ఎరువుల తయారీ విధానాన్ని, సూక్ష్మ నీటి సరఫరా గూర్చి రైతు వివరించారు. ఇలాగే సంప్రదాయబద్ధంగా చేస్తున్నందుకు అభినందిస్తూ జిల్లా రైతాంగానికి ఒక ఆదర్శంగా నిలవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఏఓ స్వరూప రాణి, ఏఈఓ మీరా, సర్పంచ్ లు అమ్ములు వెంకటయ్య, మౌనిక నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ సృజన సంపత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ అధికారి ఆస్తులపై ఏసీబీ సోదాలు

**నిజామాబాద్** నిజామాబాద్ ఎక్సజ్ అధికారి అవినీతి వ్యవహారంపై ఏసీబీ దృష్టిపెట్టింది. నిజామాబాద్ ఎక్సైజ్ సూపరింటెంట్ మల్లారెడ్డి నివాసాల్లో బంధువుల ఇళ్లలో కూడా ఏసీబీ సోదాలు చేపట్టింది. నిజామాబాద్ లోని కార్యాలయం, నివాసం, హైదరాబాద్ మచ్చబోల్లారంలో ఉన్న నివాసం సహా మొత్తం పదకొండు చోట్ల ఏసీబీ అధికారులు సిబ్బంది మంగళవారం ఉదయం నుండి సోదాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే భారీగా అక్రమాస్తులు ఉన్నట్లు గుర్తించినట్లు సమాచారం .

# మహిళా బిఎల్ఓకు అవమానం, ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగినిపై అసభ్య ప్రవర్తన ఆరోపణలు

**ఎన్టీఆర్ జిల్లా (ప్రశ్న న్యూస్) ఇబ్రహీంపట్నం** ప్రజాస్వామ్య వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే ఎన్నికల ప్రక్రియలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న బూత్ లెవల్ అధికారుల (బిఎల్ఓలు) పట్ల గౌరవం తగ్గిపోతుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా సవరణ, ఓటరు వివరాల ధృవీకరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహిస్తున్న ఓ మహిళా బిఎల్ఓ పట్ల అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకుడు అసభ్యకరంగా ప్రవర్తించారనే ఆరోపణలు ఇబ్రహీంపట్నంలో చర్చనీయాంశంగా మారాయి.ఎన్నికల సంఘం తరపున బాధ్యతలు నిర్వర్తిస్తున్న మహిళా ఉద్యోగిని విధి నిర్వహణ సమయంలో అవమానకరంగా మాట్లాడటం, అనుచిత వ్యాఖ్యలు చేయడం, ఆమె మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించడం తీవ్ర అభ్యంతరకరమని తోటి బిఎల్ఓలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసే ఎన్నికల సిబ్బందిపై ఇలాంటి ప్రవర్తన ఏమాత్రం సమంజసం కాదని వారు పేర్కొంటున్నారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలక ఘట్టం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు, మరణించిన వారు లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాలను నవీకరించేందుకు బిఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి కష్టపడుతూ విధులు నిర్వహిస్తుంటారు. ఎండలు, వర్షాలు, వ్యక్తిగత ఇబ్బందులు లెక్కచేయకుండా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పనిచేస్తున్న ఉద్యోగుల పట్ల అవమానకరంగా ప్రవర్తించడం సరికాదని పలువురు అభిప్రాయపడుతున్నారు."అధికారం ఉందనే అహంకారంతో ప్రభుత్వ ఉద్యోగులను కించపరచడం సరైన పద్ధతి కాదు. ఎన్నికల సంఘం నియమించిన అధికారులపై ఒత్తిడి తీసుకురావడం, వారిని అవమానించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం" అని తోటి బిఎల్ఓలు పేర్కొంటున్నారు.మహిళా ఉద్యోగి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకుడిపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలు నిర్ధారించి, తప్పు చేసినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మహిళా సిబ్బంది విధులు నిర్వహించే సమయంలో వారికి భద్రత, గౌరవం కల్పించడం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత అని గుర్తుచేస్తున్నారు."ఒక మహిళా ఉద్యోగి తన అధికారిక విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆమెను అవమానిస్తే రేపు ఇతర మహిళా సిబ్బంది ఎలా ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లగలరు? ఇది వ్యక్తిగత సమస్య కాదు, ఉద్యోగుల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశం" అని బిఎల్ఓల సంఘ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం.రాజకీయ అనుబంధాలు పక్కనపెట్టి మహిళల గౌరవాన్ని కాపాడే విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఒకే విధమైన వైఖరి అవలంబించాలని సామాజిక వర్గాలు సూచిస్తున్నాయి. మహిళా ఉద్యోగుల పట్ల అనుచిత ప్రవర్తనను ఉపేక్షిస్తే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అయితే ఈ ఘటనకు సంబంధించి అధికారికంగా ఫిర్యాదు నమోదు అయిందా, సంబంధిత అధికారుల దృష్టికి విషయం వెళ్లిందా అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. సంబంధిత మహిళా బిఎల్ఓ ఫిర్యాదు చేసిన పక్షంలో ఎన్నికల



శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం తగిన విచారణ చేపట్టి నిజానిజాలను వెలికితీయాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ప్రజాస్వామ్యానికి ప్రాణం పోసే ఎన్నికల వ్యవస్థలో పనిచేసే సిబ్బంది గౌరవాన్ని కాపాడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత. విధి నిర్వహణలో ఉన్న మహిళా ఉద్యోగుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించడం కేవలం చట్టబద్ధమైన బాధ్యత మాత్రమే కాదు, సామాజిక సంస్కారానికి ప్రతిబింబమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మహిళా బిఎల్ఓపై అసభ్య ప్రవర్తన జరిగిందనే ఆరోపణల నేపథ్యంలో సంబంధిత అధికారులు వేగంగా స్పందించి పారదర్శక విచారణ చేపట్టాలని, తప్పు చేసిన వారెవ్వరైనా చట్టపరమైన చర్యలకు లోనుకావాలని ఉద్యోగ వర్గాలు ప్రజాస్వామ్యవాదులు డిమాండ్ చేస్తున్నారు.

# సన్నరకాలవరి సాగుకు ప్రభుత్వం బోనస్

**- ప్రత్యేక విత్తన మేళాను సద్వినియోగం చేసుకోవాలి**

**- వ్యవసాయ శాఖ అధికారి : కె. ప్రణీత**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బోయినిపల్లి మండలంలో ప్రత్యేక విత్తన మేళా నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ విత్తన మేళా జూన్ 23 నుంచి 30 వరకు మండలంలోని రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల ద్వారా కొనసాగుతుందని మండల వ్యవసాయ అధికారి కె. ప్రణీత పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న సన్న రకాల వరి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా కెఎన్ఎం -1638, ఆర్ఎన్ఆర్-15048, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, బీపీటీ-5204 వంటి సన్న రకాల విత్తనాలను రైతులు కొనుగోలు చేసుకోవచ్చని వెల్లడించారు. ఈ రకాల వరి సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రత్యేక బోనస్ అందిస్తున్నందున, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సన్న రకాల సాగును ప్రోత్సహించాలని సూచించారు.అదేవిధంగా ఆరుతడి పంటల సాగు కోసం కందులు, పెసరతో పాటు వివిధ కూరగాయల విత్తనాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ శాఖ సిఫారసు చేసిన విత్తనాలను సాగు చేసి ప్రభుత్వ ప్రోత్సాహకాలు పొందాలని రైతులకు ఆమె విజ్ఞప్తి చేశారు.

## భూ భారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన

# దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**- కీసర తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ తనిఖీ**



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** భూభారతి, రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి దరఖాస్తుదారుల సమస్యలను పరిష్కరించాలని కీసర తహసీల్దార్ యాదగిరి రెడ్డిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మంగళవారం కీసర తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి, రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల పురోగతిని పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి దరఖాస్తుదారుల సమస్యలనుపరిష్కరించాలని తహసీల్దార్ కు సూచించారు. అదేవిధంగా అదనపు కలెక్టర్ కార్యాలయ సాధారణ తనిఖీ నిర్వహించారు.

# ఉప్పల్ నల్లచెరువు, ఎలివేటెడ్ కారిడార్ పరిశీలించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**(తేజవ్యాస్ - ప్రశ్న న్యూస్ స్టేట్ బ్యూరో)**



ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. ఈ మేరకు పనులు ఏ మేరకు జరుగుతున్నాయి , వాటి నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి



లక్ష్మారెడ్డి క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి, నాణ్యత, ప్రజలకు కలిగే ప్రయోజనాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. నల్లచెరువు అభివృద్ధి ద్వారా పరిసర ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు.

## సింగరేణి ఉద్యోగులకు

# సీబీఐ బ్యాంక్ బీమా ధీమా

**- తెలంగాణ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో ఎంఒయు**

**- ఐ అండ్ పీఆర్ జీఎం కవిత నాయుడు సమక్షంలో ఒప్పందం ఖరారు**

**- హాజరైన పలువురు జీఎంలు , డీజీఎం, బ్యాంకు ఉన్నతాధికారులు**




**(తేజవ్యాస్, ప్రశ్న న్యూస్ స్టేట్ బ్యూరో)**

తెలంగాణ సిరులవేణి, రాష్ట్రానికి కొంగుబంగారం సింగరేణి సంస్థ తమ ఉద్యోగుల సంక్షేమానికి మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో ప్రత్యేక ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

### సీఎం , డిప్యూటీ సీఎం విజనరీ లీడర్ షిప్ :

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు మార్గదర్శకత్వంలో ఈ సంక్షేమ కార్యక్రమం అమలులోకి వచ్చింది.

### ముఖ్య ప్రయోజనాలు :

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో శాలరీ ఖాతాలు కలిగి ఉన్న సింగరేణి ఉద్యోగులకు ఈ క్రింది ఉచిత బీమా రక్షణ లభిస్తుంది.

ప్రమాద మరణం / శాశ్వత వైకల్యం సంభవించినప్పుడు: రూ. 1 కోటి నుండి రూ. 1.50 కోట్ల వరకు బీమా రక్షణ.

సహజ మరణం సంభవించినప్పుడు: రూ. 10 లక్షల నుండి రూ. 20 లక్షల వరకు బీమా సదుపాయం.

**అదనపు లబ్ధి :** పలు రకాల ప్రత్యేక బ్యాంకింగ్ రాయితీలు కూడా అందుబాటులో ఉంటాయి.

### మెమొరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ :

ఈ కార్యక్రమంలో సింగరేణి తరపున జనరల్ మేనేజర్ (పర్సనల్) -- వెల్ఫేర్ ౘ సీఎస్ఆర్ జి.వి. కిరణ్ కుమార్ , సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జోన్ డిప్యూటీ జోనల్ హెడ్ శ్రీ ఎ.వి. రమణమూర్తి ఒప్పంద సంతకాలు చేశారు. జీఎం (పర్సనల్) ఐఆర్ ౘ పీఎం శ్రీమతి కవితా నాయుడు, జీఎం (పర్సనల్) ఈఈ ౘ ఆర్సీ శ్రీ ఏజేఎం మురళీధర్ రావు, జీఎం (ఎఫ్ ౘ ఏ) శ్రీ ఎన్. చక్రవర్తి, డీజీఎంలు (పర్సనల్) శ్రీ కేసా నారాయణరావు, శ్రీ ముకుంద సత్యనారాయణ, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరంగల్ రీజియన్ హెడ్ శ్రీ ఇ. రాజ్‌కుమార్, చీఫ్ మేనేజర్లు శ్రీ అబ్దుల్ ఖాదర్ షేక్, శ్రీ బి. నరేందర్ రెడ్డి, కొత్తగూడెం బ్రాంచ్ హెడ్ శ్రీ జి. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ?

## భారత రాజకీయాలకు నూతన దిశ

# మహనీయుడు డా. శ్యామా ప్రసాద్

**- భాజపా మండలాధ్యక్షులు : ఎడపల్లి పరుషరామ్**



**- డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి**

**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్ నేతృత్వంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా పరశురామ్ మాట్లాడుతూ, స్వతంత్ర భారత రాజకీయాలకు నూతన దిశ, లక్ష్యాన్ని చూపించి భారతీయ జనసంఘ్ స్థాపన ద్వారా సైద్ధాంతిక రాజకీయాలకు బాటలు వేసిన మహనీయుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఉదారి నరసింహాచారి, మాజీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, స్తంభంపల్లి సర్పంచ్ అశోక్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు రాజేంద్రప్రసాద్, మెరుపుల గంగాధర్ గౌడ్, మండల కార్యదర్శి పెంచాల మహేశ్, యువ మోర్చా మండల అధ్యక్షుడు మిరియాల శరత్ చంద్ర రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు తిప్పర వేణి శ్రీనివాస్, సీనియర్ నాయకులు బోగోజి

## రజక సంఘం అభివృద్ధికి

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతి

**- కొదురుపాక రజక సంఘ అభివృద్ధికి ధోబీ ఘాట్, కమ్యూనిటీ హాల్ కోరుతూ ఎమ్మెల్యేకు వినతి**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలోని కొదురుపాక గ్రామ రజక సంఘానికి అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని కోరుతూ సంఘ ప్రతినిధులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిశారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొన్కమనబోయిన సువీన్ యాదవ్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రజక సంఘ నాయకులు మాట్లాడుతూ, గ్రామంలో రజక కుటుంబాలు వృత్తి నిర్వహణలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వివరించారు. ధోబీ ఘాట్ ఏర్పాటు చేస్తే సంప్రదాయ వృత్తిని మరింత సులభంగా కొనసాగించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. అలాగే రజక సంఘానికి ప్రత్యేక కమ్యూనిటీ హాల్ మంజూరు చేస్తే సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.వినతిపత్రం అందుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమస్యను పరిశీలించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు మైలారం లచ్చయ్య, ఉపాధ్యక్షుడు సట్ట వెంకటేష్, క్యాషియర్ గంగాధర మల్లయ్య, కార్యదర్శి లింగంపల్లి దేవయ్య, మైలారం మల్లయ్య, వెంకటేష్‌తో పాటు సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ తో ఎమ్మెల్యే సత్యం భేటి

**- ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలి**

**- చొప్పదండి ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం**



**సిరిసిల్ల / బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** చొప్పదండి నియోజకవర్గం పరిధిలోని బోయినిపల్లి మండల అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం మంగళవారం సమీక్ష నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జరిగిన ఈ సమావేశంలో మండలంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, రోడ్లు తదితర అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు.అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. మధ్య మానేరు ముంపు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు యూరియా వినియోగ యాప్, సన్న వడ్ల సాగు, ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహం, పంటల మార్పిడి తదితర వ్యవసాయ అంశాలపై కూడా సమావేశంలో చర్చించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మండల అభివృద్ధి, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు.

## హీరోయిన్లను గౌరవంగా చూపించడంలో

# లోటు ఉంది

### – సౌత్ ఇండస్ట్రీపై తమన్నా సంచలన వ్యాఖ్యలు!

మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ అనే తేడా లేకుండా వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా గడుపుతోంది. ఇటీవల 'ఓ రోమియో', 'ఓదెల–2' వంటి చిత్రాలతో అలరించిన తమన్నా... స్పెషల్ సాంగ్స్‌లోనూ మాస్ స్టెప్పులతో ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రస్తుతం బాలీవుడ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి 'వాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' అనే క్రేజీ యాక్షన్ అడ్వెంచర్ మూవీలో నటిస్తోంది. దీపక్ కుమార్ మిశ్రా దర్శకత్వంలో, బాలాజీ టెలిఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సునీల్ గ్రోవర్, శ్వేతా తివారీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను ఆగస్టు 26న గ్రాండ్‌గా థియేటర్లలో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే, తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తమన్నా సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీపై చేసిన కొన్ని బోల్డ్ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట ట్రెండ్ అవుతున్నాయి. కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్లను కేవలం గ్లామర్ బొమ్మలుగా చూసే విధానం తనకు అస్సలు నచ్చలేదని తమన్నా చాలా ఓపెన్‌గా చెప్పింది. సౌత్ ఇండస్ట్రీలో పురుషాధిక్యత ఎక్కువగా కనిపిస్తుంటుందని, హీరోయిన్లను స్క్రీన్‌పై గౌరవప్రదంగా చూపించే విషయంలో అక్కడ కొంత లోటు కనిపిస్తోందంటూ తన మనసులోని అసంతృప్తిని బయటపెట్టింది. భారతీయ సినిమాల్లో కమర్షియల్ ఎలిమెంట్స్ అయిన పాటలు, డ్యాన్సులకు చాలా ప్రాధాన్యత ఉంటుందని... ఈ విషయాన్ని తాను కెరీర్ ప్రారంభంలోనే గ్రహించానని తమన్నా తెలిపింది. బాలీవుడ్‌లో కేవలం యాక్టింగ్ మాత్రమే చేసే హీరోయిన్లు కొందరైతే, గ్లామర్ పాత్రలకే పరిమితమయ్యే వాళ్లు మరికొందరు ఉంటారని విశ్లేషించింది. కానీ, కేవలం ఒకే యాంగిల్‌కు పరిమితం కాకుండా... అటు గ్లామర్ చూపిస్తూనే, ఇటు నటనకు స్కోప్ ఉన్న పాత్రలు చేయగలిగిన వారే ఇండస్ట్రీలో సూపర్ స్టార్లుగా ఎదుగుతారని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. సౌత్ ఇండస్ట్రీలో కూడా తానే కాకుండా అనుష్క, నయనతార, సమంత వంటి వారు 10 నుంచి 15 ఏళ్ల పాటు స్టార్ హీరోయిన్లుగా నిలదొక్కుకున్నామంటే.. దానికి కారణం ఈ గ్లామర్, పెర్ఫార్మెన్స్ అనే రెండు విషయాలను పక్కాగా బ్యాలెన్స్ చేయడమేనని తమన్నా చెప్పుకొచ్చింది.



## ఘనంగా "నా గురించి నీకు తెలియాలి"

# మూవీ ప్రారంభం



జ్ఞానమ్మ కలివెల సమర్పణలో సంజన మూవీ మేకర్స్ పతకం పై విశ్వ, ఐశ్వర్య, అనూష హీరో హీరోయిన్లుగా వెంకటేష్ కలివెల ను దర్శకుడిగా పరిచయం చేస్తూ సంజన కలివెల నిర్మిస్తున్న "నా గురించి మీకు తెలియాలి" లవ్ అండ్ రొమాంటిక్ ఎంటర్టైన్మెంట్ చిత్రం ఇటీవల ప్రారంభం అయినది. హీరో హీరోయిన్లు పై చిత్రికారంచిన ముహూర్తము సన్నివేశానికి క్లాప్ అమిత్ తివారి, కెమెరా స్విచ్ ఆన్ కుమారి సంజన, వెంకటేష్ ఫస్ట్ షాట్ డైరెక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగాదర్శకుడు వెంకటేష్ కలివెల మాట్లాడుతూ.... రొమాంటిక్ ఎంటర్టైన్మెంట్ తో సాగె ట్రై యాంగిల్ లవ్ స్టోరీ అని ఈచిత్రంలో నాలుగు పాటలు, నాలుగు ఫైట్లు ఉంటాయి, ముఖ్యంగా హీరో "నా గురించి నీకు తెలియాలి" అని చెప్పే ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ సినిమాకె హైలైట్ అన్నారు.నిర్మాత సంజన కలివెల మాట్లాడుతూ.... ఈనెల ఆఖరునుంచి భీమవరం, నర్సాపురం, అంతర్వేది పరిసర ప్రాంతాలలో ఏకాదాటి గా 34 రోజుల్లో షూటింగ్ పూర్తిచేస్తామన్నారు. హీరో విశ్వ మాట్లాడుతూ... నా మొదటి సినిమాకె ఇలాంటి యాక్టింగ్ స్కోప్ ఉన్న కథ రావటం అదృష్టంగా భావిస్తున్నాను. హీరోయిన్ ఐశ్వర్య మాట్లాడుతూ... ఈసినిమాలో నేను మీ పక్కింటి అమ్మాయిలా గ్లామర్ గా కనిపిస్తాను.హీరోయిన్ అనూష మాట్లాడుతూ... ఈచిత్రంలో నేను ప్లే చేసే రోల్ అందరికి నచుతుందిన్నారు.మ్యూజిక్ డైరెక్టర్ వర్ధన్ మాట్లాడుతూ... నాలుగు పాటలు రికార్డింగ్ పూర్తిచేశాం, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కి కూడా మంచి స్కోప్ ఉన్న చిత్రమని అన్నారు.ఇంకా అమిత్ తివారి, శుభలేఖ సుధాకర్, శివ ప్రసాద్

## ఐదేళ్లుగా ఆ పని నేనే చేసుకుంటున్నాను.. ఒక్కసారి కూడా సెలూన్‌కు వెళ్లలేదు: శ్రుతి హాసన్



నటి శ్రుతి హాసన్ తన ఫ్యాషన్, జీవనశైలితో ఎప్పుడూ ప్రత్యేకంగా నిలుస్తారు. తాజాగా ఆమె తన జుట్టు సంరక్షణ గురించి ఒక ఆసక్తికరమైన విషయాన్ని బయటపెట్టి అందరినీ ఆశ్చర్యపరిచారు. గత ఐదేళ్లుగా తాను కనీసం హెయిర్ సెలూన్‌కు కూడా వెళ్లలేదని, తన జుట్టును తానే కత్తిరించుకోవడంతో పాటు అవసరమైన ట్రీట్‌మెంట్ కూడా ఇంట్లోనే చేసుకుంటానని వెల్లడించారు. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో అభిమానులతో ముచ్చటించిన శ్రుతి, 'ఆస్క్ మీ ఎనీథింగ్' సెషన్‌లో ఒక అభిమాని అడిగిన ప్రశ్నకు ఈ సమాధానం ఇచ్చారు. మీ పొడవైన, నల్లని జుట్టు సౌందర్య రహస్యం ఏంటి? సెలూన్‌కు ఎంత తరచుగా వెళ్తారు? అని అడగ్గా, శ్రుతి ఏమాత్రం దాచుకోకుండా సమాధానమిచ్చారు. "నేను సెలూన్‌కు వెళ్లి దాదాపు ఐదేళ్లయింది. చివరిసారిగా 2017లో నా జుట్టుకు రంగు వేశాను. అప్పటి నుంచి ఇప్పటివరకు ఎలాంటి హెయిర్ కలర్ ఉపయోగించలేదు. నా జుట్టును నేనే కత్తిరించుకుంటాను, ట్రీట్‌మెంట్ కూడా నేనే చేసుకుంటాను" అని ఆమె స్పష్టం చేశారు. గ్లామర్ ప్రపంచంలో సెలబ్రిటీలు ఎప్పుడూ తమ బ్యూటీషియన్లు, హెయిర్ స్టైలిస్టులతో బిజీగా ఉంటారు. అలాంటిది 'సలార్' వంటి భారీ చిత్రాల్లో నటించిన శ్రుతి... ఏడేళ్లుగా హెయిర్ డైకి, ఐదేళ్లుగా సెలూన్‌కు దూరంగా ఉండటం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆమె సమాధానం సోషల్ మీడియాలో వైరల్ అయింది. కొందరు అభిమానులు ఆమె నిజాయతీని మెచ్చుకోగా, మరికొందరు ఇంత బిజీగా ఉండి కూడా ప్రొఫెషనల్స్ సహాయం లేకుండా ఎలా మేనేజ్ చేస్తున్నారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే, శ్రుతి నిర్ణయం వెనుక కేవలం సౌలభ్యం మాత్రమే కాదు, ఒక బలమైన ఫిలాసఫీ కూడా ఉంది. ఆమె ఎప్పటినుంచో స్వీయ సంరక్షణ, మానసిక ఆరోగ్యం గురించి మాట్లాడుతూ ఉంటారు. తన ఫ్యాషన్, సంగీతం, ఫిట్‌నెస్ ఇలా ప్రతి విషయంలోనూ ఇతరుల ఆమోదం కన్నా తన సహజత్వానికే ప్రాధాన్యం ఇస్తారు. రసాయనాలతో కూడిన ట్రీట్‌మెంట్లు, సెలూన్లకు దూరంగా ఉండటం కూడా ఆమె జీవనశైలిలో భాగమే. సెలబ్రిటీల బ్యూటీ రొటీన్లు చాలా ఖరీదైనవి, సామాన్యులకు అందుబాటులో ఉండవనే అభిప్రాయం ఉంది. కానీ, శ్రుతి హాసన్ ఐదేళ్లుగా సెలూన్‌కు వెళ్లకుండానే అందమైన జుట్టును కాపాడుకోవడం ద్వారా ఒక కొత్త సందేశాన్ని ఇచ్చారు. మంచి జుట్టు కోసం ఖరీదైన ఉత్పత్తులు, నిపుణుల బృందం అవసరం లేదని, క్రమశిక్షణతో కూడిన సంరక్షణ ఉంటే చాలని ఆమె నిరూపించారు. గతంలో కూడా అభిమానుల

## స్టూడెంట్" మూవీ ఫస్ట్ లుక్

# పోస్టర్ రిలీజ్



స్వర్గీయ రియల్ స్టార్ శ్రీహరి తనయుడు మేఘాంశ్ శ్రీహరి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "స్టూడెంట్". ఈ సినిమాలో విజేత పరీక్ హీరోయిన్ గా నటిస్తోంది. జోవికా సినిమాస్, చెరిష్ మీడియా వర్క్స్ బ్యానర్స్ పై బెల్లం సిద్ధారెడ్డి నిర్మిస్తున్నారు. బాలు తత్వమసి దర్శకత్వం వహిస్తున్నారు. బెల్లం సంగీత, బెల్లం బయ్యారెడ్డి కో ప్రొడ్యూసర్స్ గా వ్యవహరిస్తున్నారు.ఈ రోజు "స్టూడెంట్" సినిమా నుంచి పవర్ ఫుల్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ లో మేఘాంశ్ శ్రీహరి ఇంటెన్స్ లుక్ లో కనిపిస్తున్నారు. పవర్ స్టార్ సినిమాకు బ్యానర్స్ కట్టడం, జామెట్రీ బాక్స్ లోని డివైడర్ ను క్లాస్ లో కాకుండా ఫైట్స్ కు ఉపయోగించడం, కాల్చిన సిగరెట్, అందంగా లవ్ లెటర్స్ రాయడం..ఇలా స్టూడెంట్ లో లైఫ్ లో భాగమైనవన్నీ ఈ పోస్టర్ లో కనిపించి ఆకట్టుకుంటున్నాయి. 'ధైర్యం ఉన్నవాడే తన వెంట అందరూ నడిచేలా చేసుకుంటాడు' అని రాసిన కొటేషన్ హీరో డేరింగ్ క్యారెక్టర్ ను రిఫ్లెక్ట్ చేస్తుండగా.. 'ఈ భాను గాడు అంతా చూసుకుంటాడు, నువ్వు లవ్ చేయి, తన్మయ్ లవ్స్ భాను..' అని రాసిన మాటలు ఈ స్టూడెంట్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ డ్రామాలో ఉన్న పవర్ ఫుల్ లవ్ స్టోరీని చూపిస్తున్నాయి."స్టూడెంట్" సినిమా మేఘాంశ్ శ్రీహరి కెరీర్ కు ల్యాండ్ మార్క్ మూవీగా రాబోతుందనే అంచనాలు ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ తో ఏర్పడుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు.నటీనటులు – మేఘాంశ్ శ్రీహరి, విజేత పరీక్, తదితరులు

# రంగంలోకి 'ఎల్లమ్మ'



తెలంగాణ గ్రామదేవతల నేపథ్యంలో ఆధ్యాత్మిక, మార్మిక అంశాల కలబోతగా రూపొందిస్తున్న డివైన్ ఎంటర్‌టైనర్ 'ఎల్లమ్మ' రెగ్యులర్ షూటింగ్ సోమవారం హైదరాబాద్ నగర శివారులో మొదలైనట్లుగా సమాచారం. 'బలగం' వంటి ప్రశంసాత్మక చిత్రం తర్వాత దర్శకుడు వేణు యెల్దండి రూపొందిస్తున్న ఈ సినిమా నిర్మాణ దశలోనే ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ఈ సినిమా ద్వారా ప్రముఖ సంగీత దర్శకుడు, రాక్‌స్టార్ దేవిశ్రీప్రసాద్ కథానాయకుడిగా పరిచయమవుతున్న విషయం తెలిసిందే. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై అగ్ర నిర్మాత దిల్‌రాజు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా విడుదలైన ఫస్ట్‌గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన లభించడంతో ఈ సినిమా అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ప్రకాష్‌రాజ్‌తో పాటు కొందరు ప్రధాన తారాగణంపై కీలక ఘట్టాలను తెరకెక్కిస్తున్నారని, దేవిశ్రీప్రసాద్ త్వరలో ఈ షెడ్యూల్‌లో జాయిన్ అవుతారని తెలిసింది. ఈ సినిమాలో కథానాయికను ఇంకా ఖరారు చేయాల్సి ఉంది.

## సౌత్ సినిమా ఓటీటీలో మహి వి రాఘవ్

# 'సేవ్ ది టైగర్స్ సీజన్ 3' నయా ట్రెండ్




ఆనందో బ్రహ్మ, యాత్ర సినిమాలతోపాటు సైతాన్, సేవ్ ది టైగర్స్ ఫ్రాంచైజీతో సక్సెస్‌ఫుల్ ట్రాక్‌లో దూసుకెళు న్నాడు మహి వి రాఘవ్ ప్రదీప్ అద్వైతం, మహి వీ రాఘవ్ క్రియేషన్‌లో సీజన్ 3ని శ్రీరామ్ ఎరగం డైరెక్ట్ సిరీస్ సేవ్ ది టైగర్స్ సీజన్ 3). ఈ సిరీస్ పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం జియో హాట్ స్టార్‌లో జూన్ 19 నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. కాగా మొదటి రెండు సీజన్ల మాదిరిగానే ఏ మాత్రం తగ్గేదేలే అంటూ మూవీ లవర్స్ ను ఎంటర్‌టైన్ చేస్తూ దూసుకెళ్తోంది.ప్రియదర్శి, వెన్నెల కిషోర్, జోర్దార్ సుజాత, కృష్ణ చైతన్య, దేవియాని శర్మ, అభినవ్ గోమటం, పావని గంగిరెడ్డి, కామాక్షి భాస్కర్ల అండ్ టీం అందిస్తున్న వినోదానికి ఓటీటీ మూవీ లవర్స్ ఫిదా అయిపోతున్నారు. సేవ్ ది టైగర్స్ టాప్ వ్యూయర్ షిప్ సాధించి సౌతిండియాలో బిగ్గెస్ట్ డిజిటల్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. సీజన్ సీజన్‌కు క్రేజ్‌ను పెంచేస్తూ షోరన్నర్‌గా నిలుస్తున్నాడు మహి వీ రాఘవ్. ఓ స్టోరీని కమర్షియల్‌గా, ఇంప్రెసివ్‌గా రూపొందించడం అంత సులభమేమి కాదు.. ఈ రెండింటినీ బ్యాలెన్స్ చేయడంలో మహి సక్సెస్ అయ్యారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎంటర్‌టైన్ మెంట్ వాల్యూను ఏ మాత్రం తగ్గించకుండా ఒక ఫ్రాంచైజీని ఎంత స్ట్రాంగ్‌గా నడిపించాలో మరోసారి సీజన్ 3తో నిరూపిస్తున్నాడు మహి వి రాఘవ్. ఇండియాలో టెలివిజన్ సిరీస్‌లకు మన ఆడియెన్స్ ఇంకా అలవాటు పడలేదు. అందుకే మన దగ్గర ఓటీటీ కల్చర్ ఇంకా పూర్తిగా డెవలప్ కాలేదని మహి వి రాఘవ్ ఓ చిట్ చాట్‌లో చేసిన కామెంట్స్.. అమెరికన్, కొరియన్ టీవీ లాంటి బలమైన సంప్రదాయం లేని ఈ ఫార్మాట్‌లో కొత్తదనం

## జర్నలిస్టుపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్,ఎస్పీకి మెదక్ జర్నలిస్టుల వినతిపత్రాలు**



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్)** నార్సింగి మండల మన తెలంగాణ విలేకరి శ్రీ రాఘవేందర్ పై జరిగిన దాడి ఘటనను మెదక్ జిల్లా జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపై దాడులు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు, పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించే చర్యగా అభివర్ణించారు. దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం బాధితునితో కలిసి మెదక్ జిల్లా జర్నలిస్టులు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలకు వేర్వేరుగా వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి, టీయూడబ్ల్యూజె (143) జిల్లా నేత సురేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన షాపులకు గ్రామ పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేసిన అంశంపై వార్త ప్రచురించిన నేపథ్యంలో విలేకరి రాఘవేందర్‌పై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడినట్లు వారు పేర్కొన్నారు. ప్రజలకు వాస్తవాలను తెలియజేయడం జర్నలిస్టుల విధి అని, తమ వృత్తి బాధ్యతలను నిర్వర్తించే మీడియా ప్రతినిధులపై దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా రంగం నాలుగో స్థంభంగా గుర్తింపు పొందిందని, సమాజంలో జరుగుతున్న అక్రమాలు, అవినీతి, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఇటువంటి దాడులు జర్నలిస్టుల్లో భయాందోళనలు కలిగించడమే కాకుండా పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే ప్రమాదం ఉందన్నారు. రాఘవేందర్‌పై జరిగిన దాడి ఘటనపై పోలీసులు సమగ్రంగా విచారణ చేపట్టి, దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కేసును అత్యంత ప్రాధాన్యతగా పరిగణించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు.మీడియా ప్రతినిధుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలను ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ఉపేక్షించరాదని తెలిపారు. జర్నలిస్టులపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, తిమ్మన్నగారి శ్రీధర్, నాగరాజు శర్మ, హుస్సేన్, బొందుగుల నాగరాజు, ముప్పనవీన్, గోపాల్ గౌడ్,కామాటి కృష్ణ, లక్ష్మి నారాయణ, పాపన్నపేట శ్రీనివాస్, శ్రీనివాస్ చారి, సందీప్, గోవర్ధన్ రెడ్డి, నీలం, చల్ల రాహుల్, రాఘవులు, మల్లేష్, కార్తీక్, శ్రీహరి, సంగమేష్, రహమాత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పెయింటర్స్ అసోసియేషన్ బైక్ ర్యాలీకి విశేష స్పందన



**మేడ్చల్( ప్రశ్న న్యూస్ )** మేడ్చల్ పట్టణంలో భవన నిర్మాణ కార్మిక రంగానికి చెందిన పెయింటర్స్ యూనియన్ అసోసియేషన్ నిర్వహించిన బైక్ ర్యాలీ కి విశేష స్పందన లభించింది. దేశంలో ఇటీవల పెరిగిన నిత్యవసర సరుకుల ధరలను నేపథ్యంలో మాకు పనికి తగ్గ గిట్టుబాటు రేటు కల్పించాలని బిల్డర్లను మేస్త్రిరులను ఇంటి యజమానులను కోరారు.ఈ సమస్యపై యూనియన్ ఆఫీసు వద్ద పెయింటర్ల కార్మికులందరూ ఏకమై మేడ్చల్ పట్టణమంతా బైక్ ర్యాలీ చేస్తూ పెయింటర్ కార్మికులారా ఏకంకండి పెయింటర్ల కు తగిన గిట్టుబాటు రేటు కల్పించండి పెయింటర్ల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు విజయవంతంగా భారీ ఎత్తున 200 మంది కార్మికులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం యూనియన్ ఆఫీస్ వద్ద కొత్త పెయింటర్ కార్మికులకు యూనియన్ ఐడి కార్డులు అందజేశారు.యూనియన్ అధ్యక్షులు సిహెచ్ యాదగిరి మాట్లాడుతూ మా పిలుపును అంగీకరించి బైక్ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్క పెయింటర్ కార్మికులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు సురేష్ సుధాకర్ అనిల్, శ్రీకాంత్ రెడ్డి నారాయణ గౌడ్ హనుమంత్ గౌడ్ మూర్తి బి రమేష్ చిన్న యాదగిరి వెంకట్ ఏ రాజేష్ సత్యనారాయణ సుబ్రహ్మణ్యం కే శ్రీకాంత్ గోపి తదితరులు పాల్గొన్నారు

## చెక్ డ్యాంలో గుర్తుతేలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) మంగళవారం చెక్ డ్యాం లో ఓ వృద్ధురాలి మృతదేహం గమనించిన స్థానికులు పాపన్న పేట పోలీసులకు సమాచారం అందజేయడం తో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహన్ని వెలికి తీసి మృతురాలి ఆచూకీ కోసంపరిశీలించగా ఎలాంటి ఆచూకీ లభ్యం కాలేదని. మృతురాలి దేహం పై బ్లూ కలర్ నైటీ తోపాటు, చెవులకు రేడిమెట్ కమ్మలు, ముక్కు పుడక ఉందని. మృతురాలి ఫోటోఆధారంగామృతురాలిని గుర్తించిన వారు పాపన్న పేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ చరవాణి 87126 57920, రూరల్ సీఐ కృష్ణమూర్తి 87126 57883 చరవాణి లకు సంప్రదించాలని వారు కోరారు.

## జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి జరగాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి జరగాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.మంగళవారం ,మనోహరాబాద్ మండలంలోని శాంత బయోటెక్ పరిశ్రమలో జిల్లా పారిశ్రామిల అభివృద్ధి పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ...జిల్లాలు పారిశ్రామిక అభివృద్ధి జరిగి పరిశ్రమల స్థాపన, ఉద్యోగ అవకాశాల కల్పన కోసం చొరవ చూపాలన్నారు.పరిశ్రమలలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ సబ్సిడీలు, ప్రోత్సాహక పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కోసం నూతన యాప్ శిక్షణను పారిశ్రామిక వేతలకు జరిగింది పారిశ్రామికవేత్తలు చాలా ఉత్సాహంతో వారి సందేహాలు నివృత్తి చేసుకోవడం జరిగింది.కార్యక్రమం అంతరం శాంత బయోటెక్ పరిశ్రమలలో మొక్కలు నాటి, వాటికి నీరు పోశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ ప్రకాష్ రావు,ఐల అధ్యక్షులు సుబ్బారావు , కార్యదర్శి, అసోసియేషన్ సభ్యులు మరియు వివిధ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు వచ్చేలా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**




**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదేశించారు విద్యాశాఖ అధికారి రేణుకా దేవి ఆధ్వర్యంలో జిల్లాలోని సమస్త హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారులకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా పలు విషయాలపై సూచనలు ఇచ్చారు. వివిధ అంశాలు. విద్యార్థుల తక్కువగా ఉన్న పాఠశాలలో ఎన్రోల్మెంట్ కోసం నెల రోజులలో కృషి చేయాలని. ఉపాధ్యాయులు జిల్లా యొక్క ఎఫ్ ఎల్ ఎన్ ర్యాంకింగ్ రాష్ట్రంలో ముందు ఉంచుటకు కృషి చేయాలి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సూచించారు. వర్షాకాలంలో విద్యార్థుల సురక్షిత కోసం చర్యలు చేపట్టాలని దానికి అనుగుణంగా కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు ప్రణాళికతో పనిచేసి ప్రతి పాఠశాల సందర్శించి ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేయాలన్నా రు. ప్రతినెల చర్చించి అన్ని అంశాల మీద రివ్యూ మీటింగ్ ఉంటుంది కాబట్టి తప్పక అన్ని అంశాలను చక్కగా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని దానికి జిల్లా పాలకవర్గం పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నాయని పేర్కొన్నారు.

## మాజీ జెడ్పీటీసీ రాములు ఇంటి నిర్మాణం కూల్చివేతపై ఆగ్రహం

**- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి**



గజ్వేల్ ( ప్రశ్న న్యూస్ ) సిద్దిపేట జిల్లా గజ్వేల్ మున్సిపాలిటీలోని మల్లన్నసాగర్ ముంపు గ్రామాల పునరావాస కాలనీ అయిన పల్లెపహాడ్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో మాజీ జెడ్పీటీసీ రాములు నిర్మించుకుంటున్న ఇంటిని మున్సిపల్ సిబ్బంది కూల్చివేయడంపై బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూల్చివేసిన ఇంటి స్థలాన్ని సందర్శించి బాధితుడు రాములు కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ, ఇంటి నిర్మాణానికి సంబంధించి మున్సిపల్ అధికారులను సంప్రదించగా ముందుగా స్లాబ్ పూర్తి చేసి అనంతరం అనుమతులు తీసుకోవాలని సూచించారని ఆరోపించారు. అయితే స్థానిక కాంగ్రెస్ కౌన్సిలర్ ఐదు లక్షల రూపాయలు డిమాండ్ చేశారని, ఇవ్వకపోవడంతో రాజకీయ కక్ష సాధింపులో భాగంగా తన ఇంటిని కూల్చివేశారని ఆరోపించారు.వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, మల్లన్నసాగర్ ప్రాజెక్టు కోసం భూములు, ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులు ఎంతో కష్టపడి తిరిగి జీవనం ప్రారంభించుకునే ప్రయత్నం చేస్తున్న సమయంలో ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ నాయకుల ఒత్తిడితోనే మున్సిపల్ అధికారులు ఈ చర్యకు పాల్పడ్డారని ఆరోపించారు.మల్లన్నసాగర్ భూ నిర్వాసితులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని, పెండింగ్‌లో ఉన్న ప్యాకేజీలు, ప్లాట్లు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితుల సమస్యలపై త్వరలో పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండ మధు, పల్లెపహాడ్ గ్రామస్తులు, మల్లన్నసాగర్ ముంపు గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలను కోటేశ్వరులు చేస్తాం

**- ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి తపిస్తుందని ఇందులో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్యటించి కాప్రా సర్కిల్ కుషాయిగూడ లోని లక్ష్మీ గార్డెన్ లో ఎంఎల్ సీ దయానంద్, కమీషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, జోనల్ కమీషనర్ రాధికాగుప్త (ఐఏఎస్)లతో కలిసి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల టీ స్టాల్స్ ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, ఎల్బీనగర్, సరూర్ నగర్ ప్రాంతాలకు చెందిన 5,62,421 మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం అమలు పరుస్తున్న ఆరు గ్యారెంటీలలో మహిళ సాధికారిక కోసం ప్రాధాన్యతనిస్తుందన్నారు మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ 4 నియోజకవర్గాలలో 5 లక్షల 62, 421 మంది మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నామనిరేషన్ కార్డులు పంపిణీ లో, 200 యూనిట్ల విద్యుత్ ఉచిత సరఫరాలో మహిళలకే ప్రాధాన్యత ఇస్తున్నం అన్నారు.వీరిలో 2,53,056 మంది ఎస్ హెచ్ జీ గ్రూపుల మహిళలు, అలాగే గ్రూపులలో లేని 3 లక్షల 13 వేల 539 మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నాం అని వివరించారు.కార్పొరేషన్ పరిధిలో 26,601 ఎస్ హెచ్ జీ గ్రూపుల కు చెందిన 2,66,010 మహిళలకు గత ఏడాది రూ. 576 బ్యాంకు లింకేజ్ రుణాలు మంజూరు చేయగా, ప్రస్తుత 2026-27 లో 31.53 కోట్ల బ్యాంకు రుణాలు అందిస్తున్నామని తెలిపారు.అలాగే మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7 ఆర్టిసి డిపోలలో గత మూడేళ్ల కాలంలో 4 కోట్ల 15 లక్షల మంది మహిళలకు ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణాలకు అవకాశాలు కల్పించగా ఇందుకు సంబంధించి 10 15 కోట్లను ప్రభుత్వం భరించిందని వెల్లడించారు.డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, జాయింట్ జిల్లా కలెక్టర్ విజేందర్ రెడ్డి,అడీషనల్ కమీషనర్ రఘు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రెన్యువల్ లేని రేషన్ షాపులకు బియ్యం సరఫరా చేయవద్దు

**- మేడ్చల్ పట్టణవాసి పంజా గారి ఆంజనేయులు డిమాండ్**



**మేడ్చల్( ప్రశ్న న్యూస్ )** రెన్యువల్ లేని రేషన్ షాపులకు బియ్యం సరఫరా చేయవద్దని మేడ్చల్ పట్టణవాసి పంజా గారి ఆంజనేయులు డిమాండ్ చేశారు. మేడ్చల్ పట్టణం అత్వెల్లి ఉన్న రేషన్ షాపుతో పాటు పట్టణంలో ఉన్న మరో షాపును ఒకే వ్యక్తి నిర్వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. పట్టణంలోని షాప్ నెంబర్ 22, అత్వెల్లి లోని షాప్ నెంబర్ 1 లను ఒకే వ్యక్తి నిర్వహిస్తున్నారని, ఈ షాపులకు ప్రభుత్వం నుండి రెన్యువల్ లేవని పేర్కొన్నారు. ఇదే విషయంపై ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ తో పాటు ఆర్డీవో జిల్లా సివిల్ సప్లై అధికారికి ఫిర్యాదు చేసినట్టు ఆంజనేయులు తెలిపారు.అత్వెల్లి లోని ఒకటో నెంబర్ రేషన్ షాపును గత పది సంవత్సరాల నుండి స్వర్ణలత అనే మహిళ ఇంచార్జ్ డీలర్ గా నిర్వహిస్తున్నారని తెలిపారు. సదరు డీలర్ ను తొలగించి నిరుద్యోగ యువతి యువకులకు అప్పగించాలని కోరుతూ సివిల్ సప్లై అధికారులను కోరినట్టు అని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఆర్డీవో సదరు రేషన్ షాపును రెన్యువల్ చేయలేదని ఆంజనేయులు పేర్కొన్నారు. దీంతోపాటు మేడ్చల్ లోని గ్రంథాలయం వద్ద ఉన్న 22వ రేషన్ షాపు సైతం స్వర్ణలత పేరు మీద కొనసాగుతుందని గుర్తు చేశారు. రెన్యువల్ కానీ రేషన్ షాపులకు బియ్యం సరఫరా చేయొద్దని ఆయన కోరారు.

## మాతృ మరణాలపై అప్రమత్తంగా ఉండాలి

**- మాతృ మరణాలపై జరిగిన సమీక్షలో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** మాతృ మరణాలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సూచించారు. అదనపు కాలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆధ్వర్యంలో మాతృ మరణాలపై సమీక్ష సమావేశం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు. ముందుగా జిల్లాలో జరిగిన మూడు కేసులను క్షుణ్ణంగా సమీక్షించారు. ఉప్పల్ పిహెచ్‌సీ పరిధిలోని అమీనా బేగం,శ్రీరంగవరం పిహెచ్‌సీ పరిధిలోని సమీనా ఖాతూన్ కుత్బుల్లాపూర్ పిహెచ్‌సీ పరిధిలోని ఆలమ్ జహాన్ కేసులను సమీక్ష సమావేశంలో సమీక్షించారు.ముందుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా .ఉమా గౌరి ప్రతి కేసులో జరిగిన పరిస్థితులను వివరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలకు సమయానికి వైద్య సేవలు అందించడం, ప్రమాద సూచనలను ముందుగానే గుర్తించడం, రిఫరల్ సేవలను బలోపేతం చేయడం పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో మాతృ మరణాలను తగ్గించేందుకు అందరు వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రతి హై రిస్క్ కేసులను ముందుగానే గుర్తించి జాగ్రత్తగా ప్రతిరోజు ఆశా, హెల్త్ అసిస్టెంట్, సూపెర్వైసర్స్ ఫాలో అప్ చేయవలసిందిగా,మెడికల్ ఆఫీసర్ ప్రత్యేక శ్రద్ధ వహించి సంరక్షణ సేవలు, 102 సర్వీసెస్ ఉపయోగించుకుని ప్రతి గర్భిణీ కి ఆరోగ్య కేంద్రం లో సేవలు అందిచలని ఆదేశించారు. మాతా శిశు సంరక్షణ కార్డుద్వారా గర్భిణీ సంరక్షణ సేవలు, రక్తహీనత సమస్యలను ముందుగానే గుర్తించి అత్యవసర సేవలను జాగ్రత్తగాఅందించవలసిందిగా, పోషక ఆహారం గురించి, సాధారణ ప్రసావాల గురించి, ఆరోగ్య శాఖ ద్వారా అందించే సేవల గురించి అవగాహన కలిగించడం ద్వారా, మాతృ మరణాలు జరుగకుండా చూడవలేనని ఆదేశించారు.ఇక ముందు మాతా శిశు సంరక్షణ సేవలలో లో అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఇకముందు జిల్లాలో మాతృమరణాలు ఒక్కటికూడా నమోదుకకుండా ఉండడమే లక్ష్యం" గా పనిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశం లోజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఉమా గౌరీ, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ గీత ,డా.మాధవిలత గైనకాలోజిస్ట్ .డా లావణ్య, ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి,వసంత యాదగిరి సంబంధిత పీహెచ్ సి వైద్యాధికారులు పాల్గొన్నారు.

## తాగునీరు కావాలి మహాప్రభో

- బోడుప్పల్ లో బిందెలతో రోడ్లమీదకు మహిళలు
- మల్కాజిగిరి బల్దియా సర్కిల్ లో మంచినీటి కోసం మహాధర్నా
- జలమండలిని దిగ్బంధనం చేసిన జనం
- భారీగా తరలివచ్చి నిరసన తెలిపిన కాలనీ వాసులు




**చెంగిచర్ల ( ప్రశ్న న్యూస్ )**మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ పరిధిలోని ద్వారకానగర్ ఫేస్ 2 కాలనీలో దాదాపు పది బస్తీల ప్రజలు చెంగిచర్లలోని జలమండలి ముందు మహాధర్నా నిర్వహించారు. ఈ మేరకు పది కాలనీలకు సంబంధించిన ప్రజలు తాగునీరు మా జన్మహక్కు అంటూ నినదించారు. తమ నివాసాలకు మంచి నీరు రావడం లేదని , నీటి సమస్యతో తీవ్ర వేదనకు గురవుతున్నామని ఆందోళన చేపట్టారు. వెంటనే తాగునీరు సక్రమంగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు మహిళలు బిందెలు తీసుకుని రావడం నీటి కొరతకు అద్దంపడుతుందని కాలనీ వాసులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

# "నైస్"గా అక్రమ నిర్మాణం

## కాప్రా సర్కిల్‌లో అక్రమ నిర్మాణాల రాజ్యం

- రెసిడెన్షియల్ పర్మిషన్‌తో కమర్షియల్ నిర్మాణం స్థానికుల్లో ఆగ్రహం
- అక్రమ సెల్లార్ నిర్మాణానికి ఎవరి ఆశీస్సులు.
- టౌన్ ప్లానింగ్ అధికారులపై తీవ్ర అవినీతి ఆరోపణలు
- కాప్రా సర్కిల్‌లో అవినీతితో కోట్లకు పడగలెత్తుతున్న అధికారులు సిబ్బంది





**కాప్రా (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ పెరిగిపోతుండగా, వాటిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం మౌనంగా ఉండటం అనుమానాలకు తావిస్తోంది. ఎలాంటి నిబంధనలు పాటించకుండా, రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ భవనాలు నిర్మిస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఏఎస్ రావు నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై, పక్క ఇంటి నంబర్ 1-12-108, ఎల్ఐజి బి-4 సమీపంలో భారీ కమర్షియల్ నిర్మాణం కొనసాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. నిర్మాణానికి మంజూరైన అనుమతులు ఒక విధంగా ఉండగా, స్థలంలో జరుగుతున్న పనులు మరో విధంగా ఉన్నాయని వారు చెబుతున్నారు. ముఖ్యంగా అనుమతుల్లో లేని సెల్లార్ నిర్మాణం చేపట్టినప్పటికీ అధికారులు ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయకపోవడం వెనక లంచాలే కారణమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికుల కథనం ప్రకారం, భవన నిర్మాణంలో సెట్‌బ్యాక్‌లు, పార్కింగ్ నిబంధనలు, వినియోగ మార్పు వంటి అంశాలను పూర్తిగా విస్మరించారని ఆరోపిస్తున్నారు. రెసిడెన్షియల్ పర్మిషన్ పొందిన భవనాన్ని కమర్షియల్ అవసరాలకు అనుగుణంగా నిర్మిస్తున్నారని, దీంతో ప్రభుత్వానికి రావాల్సిన ఫీజులు, చార్జీలు కూడా భారీగా దెబ్బతింటున్నాయని అంటున్నారు. అనుమతి పత్రాలను నిర్మాణం స్థలం వద్ద ఏర్పాటు చేయాలి కానీ అక్రమ నిర్మాణదారుడు అలా ఏర్పాటు చేయకపోవడంతో పాటు చైన్ మెన్, సెక్షన్ అధికారి మీడియా అడిగిన ఇవ్వకపోవడం చూస్తుంటే లోపాయి కారి ఒప్పందం ఎంత తీవ్ర స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు అని స్థానికులు మండిపడుతున్నారు.

### అధికారుల కనుసైగల్లోనే నిర్మాణమా.?

అక్రమ నిర్మాణాలు గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాల్సిన ఏసీపీ, సెక్షన్ ఆఫీసర్లు స్పందించకపోవడం పట్ల స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సాధారణ పౌరుడు చిన్న ఇంటి మార్పు చేసినా నోటీసులు జారీ చేసే అధికారులు, భారీ అక్రమ నిర్మాణాల విషయంలో ఎందుకు మౌనం పాటిస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రాజకీయ నాయకుల పేర్లు చెప్పుకుంటూ కొందరు నిర్మాణదారులు అధికార వ్యవస్థను ప్రభావితం చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

### ప్రభుత్వ ఆదాయానికి గండి

అనుమతులకు విరుద్ధంగా కమర్షియల్ నిర్మాణాలు కొనసాగితే ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయం పూర్తిగా తగ్గిపోతుందని నిపుణులు పేర్కొంటున్నారు. మున్సిపల్ నిబంధనల ప్రకారం వసూలు చేయాల్సిన ఫీజులు, అభివృద్ధి చార్జీలు, ఇతర రుసుములు తప్పించుకునే అవకాశాలు ఉంటాయని చెబుతున్నారు. అయినప్పటికీ కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం స్పందించకపోవడం పలు సందేహాలకు కారణమవుతోంది.

### పూర్తిస్థాయి విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్న డిమాండ్

రహదారిపై జరుగుతున్న భారీ అక్రమ నిర్మాణంపై ఉన్న అనుమతులు, నిర్మాణ స్వరూపం, సెల్లార్ నిర్మాణానికి సంబంధించిన అంశాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమాలు నిజమైతే సహకరిస్తున్న సిబ్బంది అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని వసూలు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కాప్రా సర్కిల్‌లో హద్దు పద్దు లేకుండా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి ఆరోపణలకు తెరదించాలని ప్రజలు కోరుతున్నారు.

## గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌లో

# ఎస్ఐపై ఏసీబీ వల

- లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లోని గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్ఐ పి. నర్సింహులు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కిన ఘటన సంచలనంగా మారింది. విధి నిర్వహణలో భాగంగా ఓ వ్యక్తి నుంచి లంచం డిమాండ్ చేసినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఫిర్యాదు ప్రకారం, సంబంధిత పనిని పూర్తి చేయడానికి ఎస్ఐ పి. నర్సింహులు రూ.1 లక్ష లంచం కోరినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫిర్యాదుదారుడు ఈ విషయాన్ని ఏసీబీ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో అధికారులు పక్కా ప్రణాళికతో వల పన్నారు. అనంతరం లావాదేవీలపై నిఘా ఉంచి ఆధారాలను సేకరించారు. దర్యాప్తు సమయంలో ఎస్ఐ పి. నర్సింహులు రూ.50 వేల లంచం స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు సమాచారం. ఘటన జరిగిన వెంటనే అధికారులు డబ్బును స్వాధీనం చేసుకుని అవసరమైన ఆధారాలను సేకరించారు. ఈ వ్యవహారం పోలీసు శాఖలో చర్చనీయాంశంగా మారింది. ఏసీబీ అధికారులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. లంచం డిమాండ్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, ఆ డబ్బు ఏ పనికి సంబంధించినది, ఇందులో మరెవరైనా పాత్రధారులు ఉన్నారా అనే కోణాల్లో అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలు విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది. చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత కలిగిన అధికారులపై అవినీతి ఆరోపణలు రావడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెరగాలంటే అవినీతికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ ఘటన కూడా అవినీతిపై ప్రభుత్వం, ఏసీబీ అధికారులు రాజీపడబోరనే సంకేతాన్ని ఇస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## సీనియర్ బీజేపీ నాయకుడు

# కృష్ణ నివాసానికి త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి హైదరాబాద్ పర్యటన సందర్భంగా సీనియర్ బీజేపీ నాయకుడు, మాజీ జాంబాగ్ కార్పొరేటర్ కృష్ణ నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ ఆర్. లక్ష్మణరావు, వై. కృష్ణ, సాయి, ఉదయ్ భాస్కర్ తదితర ప్రముఖులు గవర్నర్‌కు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గవర్నర్ ఇంద్రసేనారెడ్డిని శాలువాతో సత్కరించి తమ గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రజా సంక్షేమం, సామాజిక అభివృద్ధి, ప్రజలకు సంబంధించిన పలు అంశాలపై స్నేహపూర్వకంగా చర్చలు జరిగినట్లు నిర్వాహకులు తెలిపారు. గవర్నర్ పర్యటన సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది.

## 8 మంది రెబెల్ ఎమ్మెల్యేలపై

# వేటు వేసిన మమతా బెనర్జీ

- టీఎంసీలో తార స్థాయికి చేరిన అంతర్గత పోరు



**కోల్కతా (ప్రశ్న న్యూస్)** తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత పోరు తార స్థాయికి చేరింది. 1998లో పార్టీని స్థాపించి, దశాబ్దాలుగా ఏకఛత్రాధిపత్యంగా నడిపిస్తున్న అధినేత్రి మమతా బెనర్జీ స్థానంలో కొత్త అధ్యక్షుడిని ప్రకటిస్తూ రెబల్ వర్గం సంచలన నిర్ణయం తీసుకుంది. దీనికి రివర్స్ కౌంటర్‌గా మమతా బెనర్జీ 8 మంది రెబల్ ఎమ్మెల్యేలపై వేటు వేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ తన మాజీ రైట్ హ్యాండ్, మాజీ మంత్రి ఫిర్హాద్ హకీమ్‌తో పాటు మొత్తం ఎనిమిది మంది ఎమ్మెల్యేలను పార్టీ నుంచి మమత శాశ్వతంగా బహిష్కరించారు. బహిష్కరణకు గురైన వారిలో ఫిర్హాద్ హకీమ్, జావేద్ అహ్మద్ ఖాన్, అరూప్ రాయ్ (రెబల్స్ ప్రకటించిన కొత్త ప్రెసిడెంట్), రథిన్ ఘోష్, బిప్లబ్ మిత్ర, సబీనా యాస్మిన్, స్నేహాశిష్ చక్రవర్తి, మాజీ మంత్రి అరూప్ బిశ్వాస్ ఉన్నారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో మొత్తం ఉన్న టీఎంసీ ఎమ్మెల్యేల్లో మెజారిటీ నేతలు తమవైపే ఉన్నారని తిరుగుబాటు వర్గం చెబుతోంది. మొత్తం 80 మంది టీఎంసీ ఎమ్మెల్యేల్లో 60 మంది సపోర్ట్ తమకే ఉందని రెబల్స్ ప్రకటించారు. ఇప్పటికే 28 మంది టీఎంసీ లోక్‌సభ ఎంపీల్లో 20 మంది ఎంపీలు గ్రూప్‌గా విడిపోయి 'నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా'లో విలీనమైన తరుణంలో మెజారిటీ ఎమ్మెల్యేలు తిరగబడటం మమతా బెనర్జీ పార్టీ మనుగడకే ముప్పుగా మారింది.

# కీసర సర్కిల్‌లో భారీ అక్రమ షెడ్ నిర్మాణం

- అధికారుల కనుసైగల్లోనే పనులు సాగుతున్నాయా.?
- టౌన్ ప్లానింగ్‌పై స్థానికుల తీవ్ర ఆగ్రహం
- రాజకీయ అండతో నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారా.?
- ప్రభుత్వ ఆదాయం అధికారుల జేబుల్లోకి







**కీసర(ప్రశ్న న్యూస్)** కీసర సర్కిల్ పరిధిలో భారీ అక్రమ షెడ్ నిర్మాణం జోరుగా సాగుతుండటంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టిసిఎస్ ఐయాన్ డిజిటల్ కేంద్రం, పాత కలెక్టర్ కార్యాలయం సమీపంలో జరుగుతున్న ఈ నిర్మాణం చుట్టుపక్కల ప్రజల్లో అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇంత భారీ స్థాయిలో షెడ్ నిర్మాణం జరుగుతున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. స్థానికుల కథనం ప్రకారం, నిర్మాణానికి అవసరమైన అన్ని అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయంపై స్పష్టత లేకపోయినా పనులు మాత్రం వేగంగా కొనసాగుతున్నాయని చెబుతున్నారు. సాధారణ ప్రజలు చిన్నపాటి నిర్మాణం చేపట్టినా వెంటనే నోటీసులు జారీ చేసి కూల్చివేసే అధికారులు, ఇంత పెద్ద షెడ్ నిర్మాణం విషయంలో మాత్రం మౌనం పాటించడం వెనుక లంచాలే కారణమా అని ప్రశ్నిస్తున్నారు. ఈ షెడ్ నిర్మాణం వెనుక ఓ రాజకీయ నాయకుడి అండదండలు ఉన్నాయనే ప్రచారం స్థానికంగా జోరుగా సాగుతోంది. రాజకీయ పలుకుబడిని అడ్డం పెట్టుకుని నిబంధనలను పక్కనబెట్టి నిర్మాణం కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కీసర సర్కిల్ అధికారులపై కూడా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భారీ మొత్తంలో నజరానాలు అందడంతోనే అధికారులు కళ్లు మూసుకున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజలు ఆరోపిస్తున్న మరో అంశం ఏమిటంటే, టౌన్ ప్లానింగ్ అధికారులు, సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు తరచూ ఆ ప్రాంతానికి వెళ్లినా నిర్మాణాన్ని గుర్తించలేదా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అక్రమ షెడ్ నిర్మాణం స్పష్టంగా కనిపిస్తున్నా చర్యలు తీసుకోకపోవడం అధికారుల పనితీరుపై సందేహాలకు కారణమవుతోంది. కీసర సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై గతంలో కూడా అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ కఠిన చర్యలు కనిపించకపోవడం పరిస్థితిని మరింత అనుమానాస్పదంగా మారుస్తోంది. ఇప్పటికైన కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి నిర్మాణానికి సంబంధించిన అనుమతులు ఉన్నాయా లేవా.? లేకుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు.? లంచాలకు అమ్ముడుపోయారా.? లేక నిజాయితీగా డ్యూటీ చేస్తారా.? మున్సిపల్ నిబంధనల అమలు అంశాలపై పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ నిర్మాణం అక్రమమని తేలితే వెంటనే పనులను నిలిపివేసి పూర్తిస్థాయిలో కూల్చివేయాలని సహకరిస్తున్న సిబ్బంది, అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేదంటే అక్రమ నిర్మాణాలకు అధికార యంత్రాంగమే అండగా నిలుస్తోందనే విమర్శలు మరింత బలపడే అవకాశం ఉందని స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# అనుమతులు లేని పాఠశాలను వెంటనే సీజ్ చేయాలి: ఫైర్ బ్రాండ్ రిపోర్టర్స్

- నాచారం పారిశ్రామిక వాడలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న రిసోనేన్స్ స్కూల్‌పై చర్యలు ఎప్పుడు.?
- విద్యా చట్టాలను ఉల్లంఘించినా అధికారులు ఎందుకు మౌనం.?
- డీఈఓకు ఫైర్ బ్రాండ్ రిపోర్టర్స్ వినతి.. కఠిన చర్యలు తీసుకుంటామని హామీ





**కీసర (ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి--మేడ్చల్ జిల్లా పరిధిలోని నాచారం పారిశ్రామిక వాడలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రిసోనేన్స్ పాఠశాలపై వెంటనే చర్యలు తీసుకుని సీజ్ చేయాలని ఫైర్ బ్రాండ్ రిపోర్టర్స్ డిమాండ్ చేశారు. విద్యా శాఖ నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘిస్తూ పాఠశాల నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు ఇప్పటి వరకు కఠిన చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు, విద్యావేత్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యా సంస్థను నిర్వహించాలంటే ప్రభుత్వం నిర్దేశించిన అనుమతులు, భద్రతా ప్రమాణాలు, సంబంధిత శాఖల క్లియరెన్సులు తప్పనిసరిగా ఉండాలి. అయితే రిసోనేన్స్ పాఠశాల విషయంలో ఈ నిబంధనలు పాటించకుండా కార్యకలాపాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల భద్రత, విద్యా ప్రమాణాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఫైర్ బ్రాండ్ రిపోర్టర్స్ ప్రతినిధులు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనుమతులు లేకుండా స్కూల్ నిర్వహించడం చట్టవ్యతిరేకమని, ఇలాంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోకపోతే మరికొన్ని అక్రమ విద్యాసంస్థలు కూడా ఇదే బాటలో నడిచే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు.

### అధికారులపైనే కోర్టుకు వెళ్లిన యాజమాన్యం.?

అనుమతులు లేకుండా స్కూల్ నిర్వహించడమే కాకుండా సంబంధిత అధికారుల చర్యలను ప్రశ్నిస్తూ కోర్టును ఆశ్రయించడం పలు అనుమానాలకు తావిస్తోంది. చట్టాలను ఉల్లంఘించిన సంస్థ అధికార వ్యవస్థకే సవాల్ విసురుతున్నట్లు కనిపిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. దీనికి రాజకీయ అండదండలు ఉన్నాయా.? అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

### విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం.?

అనుమతులు, భద్రతా ప్రమాణాలు లేకుండా విద్యాసంస్థలు నడపడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటమేనని విద్యావేత్తలు హెచ్చరిస్తున్నారు. విద్యను వ్యాపారంగా మార్చి నిబంధనలను పట్టించుకోకుండా వ్యవహరించే యాజమాన్యాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉందని అంటున్నారు.

### కఠిన చర్యలు తీసుకుంటాం: డీఈఓ

ఫైర్ బ్రాండ్ రిపోర్టర్స్ సమర్పించిన ఫిర్యాదును స్వీకరించిన డీఈఓ, అంశాన్ని పరిశీలించి నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

పాఠశాల అనుమతులు, నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి అవసరమైతే సీజ్ చేసే దిశగా చర్యలు చేపడతామని పేర్కొన్నట్లు తెలిసింది.
ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి అక్రమంగా నడుస్తున్న విద్యాసంస్థలపై నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తారా.? లేక గతంలో మాదిరిగానే ఫిర్యాదులు, హామీలకే పరిమితం అవుతారా.? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. నాచారం రిసోనేన్స్ పాఠశాల వ్యవహారంలో అధికారులు తీసుకునే చర్యలు ఇప్పుడు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.no : 12-13-1282, Flat No : 407, Mehtab Arcade, Tarnaka Main Road, Opp.Ganesh Temple, Secunderabad - 500017, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588